# రాష్ట్రంలో బీసీ జనాభా పెరిగింది

ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, రాష్ట్ర నోడల్ అధికారి,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్వహించిన సర్వే పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారుశాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభాపతి గడ్డం ప్రసాద్ రావు లతో పాటు రవాణా,బి.సి సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, లోకసభ సభ్యుడు మల్లు రవి,పిసిసి అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్,శాసన మండలి సభ్యులు కోదండరాం,బల్మూరి వెంకట్ లతో పాటుశాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి,వేముల వీరేశం,మందుల సామ్యూల్,వీర్లపల్లి శంకర్,అమీర్ అలీ ఖాన్,లక్ష్మీ కాంత రావు,భూపతి రెడ్డి,బొజ్జు,కుంభం అనిల్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు ముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూకుల సర్వే కోసం గతంలో బలహీన వర్గాల కోసం ప్రామాణిక కుల ఆధారిత డేటా సేకరించలేదని తెలిపారు. గత అధ్యయనాలు అసంపూర్ణంగా లేదా అనధికారికంగా ఉండగా, ఇది చట్టబద్ధమైనమరియు పూర్తి వివరాలతో కూడిన మొదటి కుల సర్వే అని ఆయన పేర్కొన్నారు. వివిధ వర్గాల సామాజిక–ఆర్థిక స్థితిగతులను అంచనా వేసి, సంక్షేమ విధానాలను రూపొందించడానికి ఈ ఫలితాలు ఉపయోగపడతాయని ఆయన హామీ ఇచ్చారు.ఈ విషయంలో ఎవరూ మాకు సవాలు చేయలేరని, ఇవే నిజమైన గణాంకాలని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.గత గణాంకాలతో పోలిస్తే బీసీ జనాభా శాతం పెరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో 51.09% గా నమోదైన బీసీ జనాభా శాతం ఇప్పుడు 56.33% కు పెరిగిందని తెలిపారు. అలాగే, షెడ్యూల్డ్ ట్రైబ్స్ (%ా%) జనాభా 9.8% నుండి 10.45% కు పెరిగిందని, ఇతర కులాల (%ాజం%) జనాభా 21.55% నుండి 15.79% కు తగ్గిందని వివరించారు.అయితే బీసీ జనాభా శాతం తగ్గిందని విపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అందులో వాస్తవం లేదని విపక్షాల ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.బీసీ జనాభాపై నిజమైన అధ్యయనం చేయకపోతే, విపక్షాలు ఏ గణాంకాలను ఆధారంగా తీసుకుని ప్రస్తుత సంఖ్యలను పోల్చుతున్నారని అని ఆయన ప్రశ్నించారుసర్వేను ఖచ్చితంగా అమలు చేయడానికి, లక్ష మందికి పైగా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించమన్నారు ప్రభుత్వం రాష్ట్రాన్ని 94,261 ఎన్యుమ రేషన్ బ్లాక్ లుగా గా విభజించిందని, ప్రతి బ్లాక్ కు సుమారు 150 గృహాలను కవర్ చేసేలా మార్క్ చేశారని ఆయన చెప్పుకొచ్చారు50 రోజుల్లో సర్వే పూర్తయిందని,పట్టణాలు విస్తరించడంతో పాటు వలసలు ఉండడంతో కొత్తగా ఎన్యుమ రేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేయ్యాల్సి వచ్చిందని ఆయన వివరించారు. అటువంటి పద్ధతిలో నిర్వహించిన ఈ సర్వే
సర్వే రెండు దశల్లో జరిగిందని ఆయన వివరించారుమొదటి దశ లో హౌస్ లిస్టింగ్ దశ (నవంబర్ 6-8, 2024) %-% గృహాలను గుర్తించి నమోదు చేయడం జరుగగా,రెండో దశలో
ప్రధాన డేటా సేకరణ దశ (నవంబర్ 9–డిసెంబర్ 25, 2024) జరిగిందని ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు.

తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇందులో పాల్గొనడం ఈ సర్వే ప్రామాణికతకు అద్దం పడుతుందన్నారు.

"ఈ సర్వే ద్వారా తెలంగాణ ప్రజలకు సమగ్ర డేటాను అందించడం జరిగిందన్నారు. ఇది భవిష్యత్తులో సమర్థవంతమైన పాలనకు దోహదపడుతుంది," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

అధునాతన సాంకేతికత ద్వారా డేటా విశ్లేషణ జరిగిందని ఆయన చెప్పారు

సర్వే అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (%జ++%) ఆధ్వర్యంలో ఆధునిక సాఫ్ట్వేర్ సాయంతో డేటా విశ్లేషణ చేపట్టారు. 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించి, 36 రోజుల్లో డేటాను డిజిటలైజ్ చేశారన్నారు. దోషాలను గుర్తించడానికి ఆటోమేటెడ్ ఎర్రర్ డిటెక్షన్ మెకానిజాన్ని ఉపయోగించారని ఆయన తెలిపారు.
ఓటర్ల జాబితాలు జనాభాను అంచనా వేసేందుకు ఉపయోగపడవని, అవి ఆధార్ అనుసంధానం లేకపోవడంతో కచ్చితమైన గణాంకాలు ఇవ్వలేవని మంత్రి వివరించారు. గత ఎన్నికలలో బీసీల ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకున్నప్పటికీ, అది బీసీ జనాభా గణనకు సరైన ఆధారంగా ఉండదని అన్నారు.

బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే విపులంగా జరిగిందన్నారు. విపక్షాల వద్ద నిజమైన గణాంకాలు లేవు. వారి వాదనలు పూర్తిగా అసత్యం" అని స్పష్టం చేశారు.

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఒకవేళ కొందరు వ్యక్తిగత సమాచారం ఇవ్వకపోయినా, ప్రభుత్వానికి ఇప్పుడు తెలంగాణ గృహాల సమగ్ర డేటాబేస్ ఉందన్నారు.

సర్వే ఆధారంగా పాలనలో కొత్త మార్పులు

ఈ సర్వే ద్వారా అందిన గణాంకాలను పాలన, సంక్షేమ విధానాల్లో వినియోగిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. "ఈ సర్వే ద్వారా ప్రభుత్వం సమర్థమైన పాలన అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇది డేటా ఆధారిత పరిపాలనకు మార్గదర్శిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా నేడు సీఎల్పీ భేటీ

ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వేలపై తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశంపై పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ దిశానిర్దేశనం చేయనున్నారు. స్థానిక ఎన్నికలకు సన్నద్ధతపై సమీక్ష చేసి తగు సూచనలూ ఇవ్వనున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యేల అభిప్రాయాలనూ తీసుకునేందుకు.. సీఎల్పీ భేటీ అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల దాకా ఉమ్మడి జిల్లాలవారీ సమావేశాలకు కూడా సీఎం ప్రణాళిక వేసుకున్నారు. కానీ, గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఆ ప్రణాళిక వాయిదా పడింది. రాష్ట్రంలో కులగణనకు సంబంధించిన నివేదికను ప్రవేశపెట్టి.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి షమీమ్ అక్తర్ నివేదికను ఆమోదించిన నేపథ్యంలో వీటిపై అధిష్ఠానానికి వివరాలు వెల్లడించేందుకు ఢిల్లీకి వెళ్లాలని సీఎం ముందే భావించారు.

అయితే, బుధవారం ఢిల్లీ శాసనసభకు ఎన్నికలు జరగడం.. శనివారం ఫలితాలు వెల్లడి కానున్న నేపథ్యంలో గురువారం రావాల్సిందిగా ఆయనకు అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చినట్టు తెలిసింది. ఈమేరకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు బయల్దేరి ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా ఆయనతో ఢిల్లీకి వెళ్లనున్నారు. వీరు శుక్రవారం కూడా అక్కడే ఉండి.. రాహుల్‌గాంధీని, పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేని కలవనున్నట్టు సమాచారం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వివరాలతోపాటు.. రాష్ట్ర కాంగ్రెస‌లో జరుగుతున్న ఇతర పరిణామాల గురించి చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

భావిస్తున్న పార్టీ.. వాటిని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలన్న దానిపై చర్చ జరపనుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఈ రెండు అంశాల ప్రాతిపదికగా జనంలోకి వెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడంపై దృష్టిపెట్టింది. వీటిపై చర్చించేందుకు గురువారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీహెచ్‌ఆర్‌డీ)లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల దాకా ఈ సమావేశం జరగనుంది.

## విద్యార్థినిపై టీచర్ల గ్యాంగ్ రేప్

**చెన్నై, ఫిబ్రవరి 5(అక్షరం న్యూస్):**
విద్యార్థుల జీవితాలను ఉద్ధరించాల్సిన ఉపాధ్యాయులే కీచకుల్లా మారిపోయారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 13 ఏళ్ల విద్యార్థినిపై ముగ్గురు గురువులు సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. దీంతో అభంశుభం తెలియని ఆ బాలిక గర్భం దాల్చింది. ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేని అసహాయతలో ఉన్న బాలిక తల్లి.. ఆమెను నెలరోజుల పాటు స్కూలుకు సెలవు పెట్టించి అబార్షన్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో దారుణ ఘటన వెలుగు చూసింది. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా పోచంపల్లి గ్రామంలో ఈ దారుణ ఘటన జరిగింది. బాలిక తల్లి చెప్పింది విని ఆగ్రహించిన ఆ హెడ్మాస్టర్.. వెంటనే శిశు సంక్షేమ అధికారులకు ఆమెతో ఫిర్యాదు చేయించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఒక డిగ్రీ టీచర్ తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు బాలిక చెప్పింది. దీంతో శిశు సంక్షేమ సంరక్షణ అధికారులు బర్గూర్ మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బాలికపై దారుణానికి ఒడిగట్టిన ఉపాధ్యాయులు చిన్నసామి(57), ఆర్ముగం(45), ప్రకాశ్(37)ను అరెస్ట్ చేశారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసనలకు దారి తీసింది. సీఎం స్టాలిన్‌కు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు నిరసన ప్రదర్శన చేశాయి. బాలికను కృష్ణగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తమిళనాట వరుసగా అత్యాచార ఘటనలు స్టాలిన్ సర్కారును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత ఏడాది డిసెంబరు 23న ప్రఖ్యాత అన్నామలై విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థినిపై ఇద్దరు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది.

## వారి తప్పుడు ప్రచారాలను బీసీ ప్రజలు నమ్మొద్దు

ఉందని, దాదాపు 40 లక్షల బీసీ జనాభా తగ్గించి లెక్కలు చూపారంటూ మండిపడుతున్నారు. అయితే అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకునే పక్కాగా సర్వే చేసినట్లు మంత్రులు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎక్కడా వారిని తగ్గించి చూపలేదని, సర్వే పక్కాగా జరిగిందని అంటున్నారు. ఈ మేరకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలకు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా గాంధీ భవన్ వద్ద పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, బీసీ నాయకులు పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. బీసీలను అనగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోకండి. బీసీ లెక్కలు తగ్గాయని మాట్లాడుతున్న వారికి ప్రామాణికం ఏంటి?. దేన్ని ఆధారం చేసుకుని వారు మాట్లాడుతున్నారు. తప్పుడు మాటలతో బీసీ ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. గత పదేళ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి.

స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా?. ఎన్నో సంవత్సరాలుగా బీసీ కులగణన కోసం ఆ వర్గం నేతలు, ప్రజలు ఎదురుచూశారు. అది కాంగ్రెస్ ప్రభుత్వం నేరవేర్చింది. బీసీల ఆకాంక్ష నేరవేర్చామని ప్రతిపక్షాలకు కడుపుమంట. అడ్డగోలుగా కుటుంబంలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చే పార్టీ మాది కాదు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలి. ఇన్ని రోజులూ ఎడారిలో ఉన్నాం. బిందెడు నీళ్లు దొరికితే వాటిని కాపాడుకోవాలి. గురువారం మా కుటుంబ(కాంగ్రెస్ పార్టీ) మీటింగ్ జరుగుతుంది. కులగణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ అక్కడ మాట్లాడుకుంటాం. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకి లోబడే ఉండాలి. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వండి" అని చెప్పారు.
మల్లన్నకు షోకాజ్ నోటీసులు..
కాగా, కులగణన సర్వేను ఎమ్మెల్సీ చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న) కాల్చివేయడంపై కాంగ్రెస్ పార్టీ సీరియస్ అయ్యింది. అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మల్లన్న ఇచ్చే సమాధానం ఆధారంగా ఆయనపై చర్యలు తీసుకోవాలా, వద్దా? నిర్ణయించనుంది. అయితే ప్రస్తుతం తీన్మార్ మల్లన్న వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడడం లేదు. పార్టీలో ఉంటూనే సొంత ప్రభుత్వం చేసిన సర్వేను ఆయన వ్యతిరేకిస్తూ హాట్ టాపిక్‌గా మారారు. బీసీల జనాభాను తగ్గించి చూపారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై మల్లన్న ఫైర్ అయ్యారు. ఈ మేరకు కులగణన సర్వే ప్రతులను ఆయన తగలబెట్టారు.

## టీటీడీలో ఆ ఉద్యోగులపై చర్యలు..

### 18 మందికి మెమోలు జారీ..

తిరుమల పవిత్రతే లక్ష్యం.. భక్తుల మనోభావాలే ముఖ్యం.. అంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తోంది.. ఈ క్రమంలోనే.. తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కొండపై అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభించింది. 18మంది అన్యమత ఉద్యోగులను గుర్తించి వారికి మెమోలివ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కొంతమంది అన్యమత ఉద్యోగులు తిరుమల పవిత్రను దెబ్బతీస్తున్నారంటూ టీటీడీ పేర్కొంటోంది.. గత ఏడాది నవంబర్? 18న నిర్ణయించిన తీర్మానం ప్రకారం.. హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి ఉద్యోగం పొందిన కొందరు%ొ% అన్యమతాన్ని ప్రోత్సాహిస్తున్నారంటూ చర్యలు ప్రారంభించింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అదేశాలతో టీటీడీలో అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభించారు ఉన్నతాధికారులు..

ఇతర మతాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొంటూనే%ొ% టీటీడీ ఉత్సవాల్లోనూ పాల్గొంటున్న 18 మంది ఉద్యోగులపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు క్రమశిక్షణ చర్యలకు ఆదేశించారు. 18 మంది అన్యమత ఉద్యోగుల్లో ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్నట్లయితే వెంటనే ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

సదరు ఉద్యోగులు టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని బీఆర్ నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని టీటీడీ బోర్డు తీర్మానించింది. దీని ప్రకారం.. టీటీడీ అధికారులు 18 మంది ఉద్యోగులకు మెమో జారీ చేశారు.



## శంషాబాద్ సమీపంలో ప్రహరీ గోడలు కూల్చివేసిన హైడ్రా

చెరువుల్లో వ్యర్థాలు డంప్ చేస్తోన్న టిప్పర్లు సీజ్..
కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్ లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు.అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్ లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

## మహాకుంభమేళాలో మోదీ

గంగా మాత ఆశీస్సులతో అందరికీ ఆరోగ్యం, శాంతి, కలగాలని ప్రార్థించినట్లు వెల్లడించారు. పవిత్ర స్నానమాచరించిన ఫొటోలు కూడా జతచేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు. మహాకుంభమేళా సందర్భంగా ఈ నెల పదో తేదీలోపు పాతికవేల మంది గిరిజనులు పుణ్యస్నానాలు చేయనున్నారు. గురువారం నుంచి ఆదివాసీల పుణ్యస్నానాలు ప్రారంభమవుతాయని ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగం వనవాసీ కళ్యాణ ఆశ్రమం తెలిపింది. ఈ సందర్భంగా శుక్రవారం భారీ ఊరేగింపులతో శోభాయాత్ర నిర్వహిస్తామని వెల్లడించింది. పదవ తేదీ వరకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆట, పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపింది. మరోవైపు, మహాకుంభమేళాలో మౌని అమావాస్యనాడు జరిగిన తొక్కిసలాటకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని పంచ్‌దశ్నమ్ జునా అఖాడా మహామండలేశ్వర్ యతి నరసింఘానంద గిరి చెప్పారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తాను సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు రక్తంతో లేఖ రాసినట్లు వెల్లడించారు.

## తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీస్

పైగా బీసీలు ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ సంఘాలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు.
పార్టీలో ఎవరైనా సరే గీత దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మా పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అయినా, ఎంపీ అయినా గీత దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ తప్పితే ఏం చేయాలో కమిటీ చూసుకుంటుందని ఆయన అన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉందని, అందులో అన్ని అంశాలు మాట్లాడుతామన్నారు.
కుల గణన, ఎస్సీ వర్గీకరణతో బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం చొరవతో ఈ రెండు సాధ్యమయ్యాయన్నారు. స్వాతంత్రానంతరం బీసీ కుల గణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీహార్ వంటి రాష్ట్రాలు కుల గణన చేపట్టినా కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. కుల గణనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి బదులు సూచనలు, సలహాలు ఇస్తే బాగుంటుందన్నారు.

## పొట్ట కూటికోసం వచ్చి మట్టిలో కలిశారు

హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. ఎల్బీనగర్ ప్రాంతంలో నేటి ఉదయం ఓ హోటల్ సెల్లార్‌లో నిర్మాణ పనులు చేపడుతుండగా గోడ కూలి మట్టిగడ్డలు పని చేస్తున్న కూలీలపై పడ్డాయి. ఈదుర్ఘటనలో ముగ్గురు కూలీలు మట్టిపెద్దల కింద పడి చనిపోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది స్పాట్‌కి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. చనిపోయిన వారి మృతదేహాలన బయటకు తీశారు రెస్క్యూ సిబ్బంది. ఇదే ప్రమాదంలో గాయపడిన దశరద్ ని చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. మరణించిన, గాయపడిన వారందరూ బీహార్ వాసులుగా పోలీసులు వెల్లడించారు..


## తెలంగాణ టెట్ ఫలితాలు వచ్చేశాయ్..

భావించిన విద్యాశాఖ బుధవారం సాయంత్రం ఫలితాలు విడుదల చేసింది. జనవరి 2 నుంచి జనవరి 20 వరకు 20 సెషన్స్ లో జరిగిన టెట్ పరీక్షల్లో 1,35,82 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 42,384 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు.టెట్ ఫలితాల్లో 31.21 శాతం ఉత్తీర్ణత నమోదు అయినట్లు ఫలితాల ప్రకటనలో వెల్లడించారు. పేపర్ -1 లో 69, 476 మంది పరీక్ష రాస్తే 41 ,327 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. పేపర్ 2 లో మ్యాథ్స్ అండ్ సైన్స్ లో 69,390 మంది పరీక్ష రాస్తే 23,755 మంది ఉత్తీర్ణత సాధించారు. సోషల్ స్టడీస్ పేపర్ లో 66,412 మంది ఎగ్జామ్ రాస్తే 18,629 మంది ఉత్తీర్ణత సాధించారు. పేపర్ 1 అండ్ 2 లో కలిపి 1,35,802 మంది పరీక్షలు రాస్తే 42,384 మంది ఉత్తీర్ణత సాధించారు. టెట్ ఫలితాలను స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్ సైట్ లోను అందుబాటులో ఉంచారు.

## భారీగా డ్రగ్స్ స్వాధీనం..

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 1300 గ్రాముల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.1.60 కోట్ల విలువైన ఎండీఎంఏను సీజ్ చేసి, డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురు విదేశీయులను పోలీసులు అరెస్టు చేశారు.

లంగర్ హౌస్, హుమాయున్ నగర్ పోలీసులతో కలిసి హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఈ జాయింట్ ఆపరేషన్ చేపట్టింది. ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాల గురించి తెలిస్తే, తమకు సమాచారం అందించాలని నార్కోటిక్ బ్యూరో, పోలీసులు ప్రజలకు సూచించారు.



# ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఎప్పటి కప్పుడు నైపుణ్యాలకు పదును పెట్టడం ద్వారా తమ కెరియర్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సి. ఎస్.ఆర్ బాక్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన సదస్సులో సంస్థ ప్రతినిధితో అవగాహనా ఒప్పందం తో పాటు విద్యార్థులకు ఓరియంటేషన్ అందించారు.

గత 9 సంవత్సరాలుగా జరుగుతున్న సంస్థ కార్యక్రమాలను తెలపడంతో పాటు విద్యార్థులకు సంస్థ అందించే శిక్షణా విధానాన్ని వివరించారు(ట్రైనింగ్స్, ఇంటర్న్షిప్స్, జాబ్ రెడీనెస్ మరియు జాబ్ అసిస్టెన్స్ అందించటంలో సుమారు దశాబ్దం అనుభవం ఉన్న సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్తో అవగాహన వల్ల తమ విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను ఉచితంగా అందించగలమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వ్యాపించి ఉన్న సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ ఖమ్మంలో తమ కళాశాలకు అవకాశం అందించటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని నైపుణ్యాభివృద్ధి చెందాలని వారు ఆశించారు.ఐ.బి.యం వారు సి.యస్. ఆర్. బాక్స్ ఫౌండేషన్ ద్వారా జరిగిన ఒప్పందం రానున్న మూడు సంవత్సరాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని, ఈ ప్లాట్ఫార్మ్ ద్వారా సుమారు 80 వేల కోర్సులను విద్యార్థులు ఉచితంగా అభ్యసించవచ్చని, ఆధునిక సాంకేతిక రంగాలలో విద్యార్థులకు ఐ.బి.ఎం. కంపెనీ ప్రతినిధుల సహకారంతో ఇంటర్న్షిప్స్ అవకాశాలు లభిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇచ్చిన సహకారానికి కళాశాల యాజమాన్యం ఐ.బి.యం. తో పాటు సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.యస్.ఆర్. బాక్స్ ఫౌండేషన్ సీనియర్ ఎంగేజ్ మెంట్ అసోసియేట్ రాజగోపాల్ నాయుడుతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు డా"
కె. అమిత్ బింధాజ్, డా" కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిషను అందించిన ఖమ్మం ఎంపీ రామసహాయం, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ , నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**

క్రికెట్ అండర్ -19 వరల్డ్ కప్ లో అత్యంత ప్రతిభ కనబరిచి, వుమన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన ఖమ్మం జిల్లాకు చెందిన గొంగడి త్రిష ను బుధవారం హైదరాబాద్లో ప్రత్యేకంగా
ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రామ రెడ్డి , మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు
అభినందించారు.

# పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజలు..

## పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల..







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**

తెలంగాణా రాష్ట్రం లోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా దేవాలయం నిర్మించి, విగ్రహ
ప్రతిష్ట జరిపి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ద్వితీయ వార్షకోత్సవం నిర్వహించారు. బుధవారం దేవాలయంలో లిపూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహా మూర్తి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హెూమం, కళశాభిషేకం, అన్నదానం, పడిపూజామహెూత్సవము నిర్వహించారు.

700 మందికి అన్నదానం :
ఈ సందర్బంగా సుమారు 700 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల..

పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు పాల్గొని పూజలు చేశారు.
ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, బోగిని శ్రీను, నాగ భూషణం, లింగాపురం పావని, భట్టు మంజుల, మారుతి నాగేశ్వరరావు, మల్లెల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సంతకాలతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన నిందితుడి అరెస్ట్

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 05 / అక్షరం న్యూస్ :**

దొంగ సంతకాలతో తమ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారని బాధితుడు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించాడు. మైలర్ దేవ్ పల్లి సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ ప్లాట్ నెంబర్ 517 లో 300 గజాల స్థలంలో జిపిఏ రిజిస్ట్రేషన్ చేసుకోగా ఆ ప్లాట్ ను సుభాష్, అశోక్ అగర్వాల్, సంజుదేవిలు ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఆక్రమించుకొని ఆ భవంతిలో ఉంటున్నారని పవన్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఆ ప్లాట్ నెంబర్ 517 ను కుక్క మల్ల ప్రకాశంకు 1974 లో టీఎన్జీవో సొసైటీ ద్వారా మంజూరు అయిందని అప్పుడు అది ఖాళీ స్థలంగా ఉండేది అన్నారు. అయితే కుక్కల ప్రకాశం 1999 సంవత్సరంలో చనిపోగా తెలుసుకున్న కాటేదాన్ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కొప్పుల అమరేశ్వర్ గౌడ్ అనే వ్యక్తి ఆ ప్లాట్ ను ఆక్రమించుకోవాలని ఉద్దేశంతో కుక్కల ప్రకాశం చనిపోయిన 12 సంవత్సరాల తర్వాత కొప్పుల అమరేశ్వర్ గౌడ్ తన తెలిసిన సుభాష్, శ్రీనివాస్, సయ్యద్, రషీద్ ఖాన్, నర్సింహారెడ్డిలతో కలసి కుమ్మక్కై గుర్తుతెలియని వ్యక్తి ఫోటోను పెట్టి అమరేశ్వర్ గౌడ్ ఫోర్జరీ సంతకం చేసి సుభాష్ అనే వ్యక్తి పేరు మీద జిపిఏ చేసినాడని, ఆ తర్వాత ఆ ఫ్లాట్ను వారు అందరూ కలిసి అశోక అగర్వాల్ అనే వ్యక్తికి అమ్మినట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో గత నెల 28వ తేదీన శ్రీనివాస్ అనే వ్యక్తిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచగా కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఈ కేసులో ప్రమేయం ఉన్న కొప్పుల అమరేశ్వర్ గౌడ్ ను బుధవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

## సొయా కొనుగోలు లో తప్పుడు లెక్కలు



**మద్నూర్ /ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ సహకార సొసైటీ ద్వారా మార్కెట్ యార్డులో కొనుగోలు చేసిన సొయా లెక్కలు తప్పుడుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కలగాలని కొనుగోలు కేంద్రాల ద్వారా సొయా పంటలు అమ్ముకోవడం జరిగింది. గత ప్రజా వానిలో సొయా కొనుగోలు లో తప్పుడు లెక్కలు ఉన్నాయని వాటి పై చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో 50కిలోల సంచులకు ఒక కిలో అధిక తూకం చేసి రైతులకు నష్ట పర్చడం జరిగిందని తెలిపారు. లెక్కలలో ఆదివారం కూడా రైతుల యొక్క పంట కొనుగోలు చేయడం జరిగిన విషయాన్నీ తెలిపారు. తప్పుడు లెక్కలపై జిల్లా అధికారులు నిజానిర్ధన చేసి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ముజిబ్ కు మాజీ ఎంపీటీసి రాములు ఫిర్యాదు చేయడం జరిగింది. రైతుల నుండి అధిక తూకం చేయకుండా రైతులకు నష్ట పర్చారాదని తెలిపారు.

# కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం చారిత్రాత్మకం ..



## రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)

శాసనసభలో కులగణన, ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందటం చారిత్రాత్మకం అనీ, దేశ చరిత్రలోనే ముఖ్య ఘట్టం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును హర్షిస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో
ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు దండోరా శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నీ రాజకీయ పార్టీలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ,



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నీ వర్గాల ప్రజలకు అండగా వుంటూ, ఇచ్చిన మాటను చేసిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ శాస్త్రీయంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించి, బలహీన వర్గాలకు మేలు చేసిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు దండోరా శ్రీను, కొత్తపల్లి శ్రీను, గజ్జి శ్రీను, కత్తి శ్రీను, గొర్ల మోహన్ రావు, మాజీ %భూజ% యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, బి.జె.పి. నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పోనిశెట్టి వెంకన్న, చింతల చెర్వు శ్రీనివాసరావు, సి. పి.ఐ నాయకులు అడుసుమల్లి సాయి బాబు, శ్రీను, టిడిపి నాయకులు కాపా కృష్ణమోహన్ రావు, ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు బంకా అన్వేష్, బోగిని సందీప్, అల్వల్ సందీప్, ఆటో పెద్దిరాజు, ఎస్ కె బాషా తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలోంచి గొలుసు దొంగిలించిన దుండగుడు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 05 / అక్షరం న్యూస్ :**

మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కెళ్లిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్కాపురి టౌన్షిప్ స్పోర్ట్స్ పార్క్ వద్ద ఒంటరిగా నడుస్తున్న మహిళ మెడలో నుంచి ఓ దుండగుడు రెక్కి నిర్వహించి గొలుసు లాక్కొని పారిపోయాడు. ఈ క్రమంలో మహిళ కిందపడి తీవ్రగాయాలపాలైంది. దీంతో లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

# చరిత్రలో లేని విధంగా బీసీలకు చట్ట బద్దత కల్పించింది ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఆసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్దత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయండం పట్ల ఓదెల మండలం కొలనూరులో తెలంగాణ ఉద్యమకారుడు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు
ఈ సందర్బంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీన తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారింది అని అన్నారు
మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , పెద్దపల్లి శాసనసభ్యులు , ప్రజా నాయకులు చింతకుంట విజయరమణ రావు , పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు అని తెలిపారు.
ఇంతటి మహెూన్నత కార్యక్రమాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి కి బీసీ కుల సంఘాల నాయకులు , ప్రజలు తరఫున ప్రతి కృతజ్ఞతలు తేలిపారు
రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని,గతంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చిందని మహాత్మాగాంధీ ఉపాధిహామి పథకాన్ని అమలు చేసిందని,పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు సమాచార హక్కు చట్టం తెచ్చిందని,రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు.
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా,రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తేలిపారు
దేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు...
పెద్దపల్లి శాసనసభ్యులు , ప్రజా నాయకులు చింతకుంట విజయరమణ రావు , పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్థానిక నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి రవి గౌడ్ , జంగం కోమరయ్య , మధు , రాజు , మల్లయ్య , ఓదెల , లాక్సయ్య , సురేష్ తదితరులు పాల్గొన్నారు..



# బూటకపు హామీలతో బీసీలను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..



అక్షరం ప్రతినిధి హైదరాబాద్ ఫిబ్రవరి 05

రాష్ట్రంలో 56% పైన జనాభా ఉన్న బీసీ కులాలను ఎన్నికల ఓటు బ్యాంకు గానే ప్రభుత్వం మభ్యపెడుతోందని, బిజెపి శాసనసభ పక్ష ఉప నేత పాయల్ శంకర్ అన్నారు. బుధవారం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల శంకర్ గారు మీడియాతో మాట్లాడారు. 2014లో బీసీల సంఖ్య 56% ఉంటే ఇప్పుడు 46 శాతానికి తగ్గించి కాకి లెక్కలు చూపారని విమర్శించారు. కుల ప్రాతిపదికగా, జిల్లాల వారీగా బీసీ జనాభా వివరాలు తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు పరచకుండా ఓట్ల కోసమే బీసీ లను వాడుకుంటూ మభ్యపెడుతోందని విమర్శించారు. తాను బీసీల తరఫున అసెంబ్లీలో మాట్లాడితే అడ్డుకునే ప్రయత్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీలకు తీరని అవమానం అన్యాయం జరుగుతుందని విమర్శించారు.

# ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**

ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇటీవల కాలంలో

రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలను నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని, అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.

గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరుయువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని,



నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## పది' లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి05:**

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషిచేయాలని, అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు స క్రమంగా రిజిస్టర్లను నిర్వహించాలని, ప్రతి రోజు సమయపాలన పాటించాలని సూచించారు. సరుకుల నిల్వ గది, కూరగాయ లు, బియ్యం బస్తాలు, కోడి గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో మ ఖాముఖి మాట్లాడి. బోజనం అందించే తీరు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జీసీడీవో గౌసియా భేగం, ఎంపీడీవో శ్రీనివాసులు, రఘునందన్ రెడ్డి, కెజీవీబీ స్పెషల్ అఫీసర్ జి. హేమలత తదితరులు పాల్గొన్నారు.



## అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే పడ్డ కష్టానికి ఫలితం





### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్)**

గిరిజన విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున ప్రత్యేక శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని రేగుపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడానికి 40 రోజుల సమయం ఉన్నందున ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడ్డ పిల్లలను టీచర్లు తప్పనిసరిగా బాధ్యత వహించాలని, పదవ తరగతి పరీక్షలు అంటే పిల్లలు భయపడకుండా వారికి అవగాహన కల్పించాలని, హెచ్ఎం వార్డెన్ మరియు సబ్జెక్ట్ టీచర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండి పిల్లల పర్యవేక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని, పిల్లలను ఎవరిని ఇంటికి పంపకూడదని, హెచ్ఎం మరియు సబ్జెక్ట్ టీచర్లు ఎవరు సెలవులు పెట్టకూడదని అన్నారు. విద్యార్థినిలు స్లిప్ టెస్టులు రాసిన తర్వాత మార్కుల జాబితాను చూసి మీరు రాసింది కరెక్టో కాదో సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థినిలకు రగ్గులు పదవ తరగతి స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏటిడిఓ అశోక్ కుమార్, ఎస్ఓ ఉదయభాస్కర్, తాసిల్దార్ అశోక్ కుమార్, హెచ్ఎం సావిత్రి, వార్డెన్ శారద ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్)**

మహిళలందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకొని పదిమందికి ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలోని గిరిజన చిక్కి యూనిట్ ను పరిశీలించి, పల్లి పట్టి తయారు చేసే విధానాన్ని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పట్టునే ఖాళీగా ఉండే గిరిజన మహిళలు ఏడుగురు 24 లక్షల సబ్సిడీతో 40 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న గిరిజన చిక్కి యూనిట్ను మహిళలందరూ సమన్వయంతో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుగాని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. మహిళలు చిక్కి యూనిట్ ను నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి 40 లక్షల యూనిట్ కాస్ట్ తో గిరిజన చిక్కి యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన తినుబండారాలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. ముడి సరుకులు సొంతంగా తామే కొనుగోలు చేసుకుని నాణ్యత గల పల్లి పట్టిని తయారుచేసి డిజైన్ గా ప్యాకింగ్ చేసి సరసమైన ధరలకు అమ్ముకోవాలని అన్నారు. గిరిజన చిక్కి యూనిట్ నెలకొల్పుటకు 40 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 24 లక్షలు సబ్సిడీ మరియు 12 లక్షలు బ్యాంకు రుణము నాలుగు లక్షలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ తో యూనిట్ను ఏర్పాటు చేసుకున్నామని మహిళలు పిఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయభాస్కర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ టి



డి ఓ అశోక్ కుమార్, జేడీఎం హరికృష్ణ, యూనిట్ మహిళలు అర్చన, గంగ , నర్సిరత్నం, రాజమ్మ, నాగేశ్వరరావు, కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.


## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు ఫిబ్రవరి 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు

**ఖమ్మం ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్)**

ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యు (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోగా అందజేయాలని రవి బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి శ్రీధర్ బాబు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 05 / అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ లు శంకుస్థాపన చేయనున్నట్లు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర తెలిపారు. మొదటగా హిమాయత్ సాగర్ చెరువు వద్ద జలమండలికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. దీంతో పాటు నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలోనూ వారు పాల్గొని ప్రారంభించనున్నట్లు వివరించారు.

## లక్షడప్పుల కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలి

### వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కని సాయి




**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 05 / అక్షరం న్యూస్ :**

మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పుల కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి మాదిగ సోదరులు భారీగా తరలిరావాలని వట్టినాగులపల్లి బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కని సాయి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఏళ్ల తరబడి మాదిగల తరఫున పోరాటాన్ని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇన్నేళ్లకు సానుకూలంగా స్పందించినప్పటికీ ఇంకా అమలు చేయడంలో తాత్సారం చేస్తున్నారని అన్నారు. వర్గీకరణకు ప్రభుత్వంపై చేసే పోరాటానికి మాదిగ సోదరులు తరలిరావాలని ఆయన కోరారు.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరైనవి కావు

### మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 04 / అక్షరం న్యూస్ :**

తీన్మార్ మల్లన్న మాటలు రెడ్ల మనోభావాలకు విరుద్ధంగా ఉన్నాయని మణికొండ రెడ్డి ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు మండిపడ్డారు. ఆయన తీరు అభ్యంతరకరంగా ఉందని బుధవారం రాయదుర్గం పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ. తీన్మార్ మల్లన్న చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాల ను రెచ్చగొట్టేలా ఉన్నాయని అన్నారు. తీన్మార్ మల్లన్న వెంటనే అరెస్టు చేయాలని ప్రజల మధ్య చిచ్చుపెట్టే ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ సభ్యులు నరేందర్ రెడ్డి, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీపతి రెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, శివారెడ్డి, బాల వెంకటరెడ్డి, సైదిరెడ్డి, శరత్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, కిషన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, రాఘవరెడ్డి, కృపాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, రామిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సాకేత్ రెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల ప్రభావం , యువత భవిష్యత్తుకు అవరోధం

### -జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్




**మంచిర్యాల ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్)**

యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా సంక్షేమ శాఖఅధికారి రౌథాఖాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించి

యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్.ఐ. మనీషా రాథోడ్, నస్పూర్ ఎస్.ఐ. సుగుణాకర్, జిల్లా బాలలసంరక్షణ అధికారి ఆనంద్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ అధికారి మాట్లాడుతూ బాలబాలికలు,యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.

యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతోడ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించియాంటీ డ్రగ్స్ అంశంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఫర్జానా, జిల్లా హెడ్ ఫర్ ఎంపవర్ మెంట్ ఆఫ్ ఉమెన్ సమన్వయకర్త

సౌజన్య, జెండర్ స్పెషలిస్ట్ విజయ, చైల్డ్ లైన్ సమన్వయకర్త ప్రేమ్కుమార్, సురేష్, సఖి కేంద్రం, పారామెడికల్ రమ,

కళాశాల యంత్రాంగం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టి బయటి ఫుడ్ తీసుకోవడం మానివేయాలి..

జీవితంలో సులభంగా ఏది రాదు... వచ్చినా మన దగ్గర ఉండదు..

ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**

జీవితంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించడంలో విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వేగంగా నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయనే భయం చాలా మంచిదని, భయం అనేది సర్వ సాధారణ మని, ప్రతి మనిషికి భయం ఉంటుందని, సమయంతో భయాన్ని ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అలాగే పరీక్షల గురించి భయం తగ్గాలంటే ముందు నుంచే ప్రణాళికతో చదవాలని అన్నారు. మనకు జీవితంలో ఏది సులభం కాదని, శ్రమ లేకుండా వస్తే మనకు విలువ ఉండదని అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు క్రమ పద్ధతిలో కష్టపడాలనీ, ఈ రోజు పని రేపటికి వాయిదా వేయవద్దని, పనులు వాయిదా అలవాటు పడితే లక్ష్యాలను చేరుకోలేమని, జీవితంలో సరైన సమయంలో లక్ష్యం దిశగా పని చేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు.రాబోయే నెల రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్, చిప్స్ తిన వద్దని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మనం ఎంత పరీక్షకు సిద్ధమైన ఆరోగ్యంగా లేకుంటే ఆశించిన ఫలితాలు సాధించలేమని ఆరోగ్యాన్ని చూసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ తెలిపారు. మన లక్ష్యాలను ఎలా సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని, లేని వాటి గురించి ఆలోచిస్తూ కూర్చుంటే వైఫల్యాలే వస్తాయని, మన వైఫల్యాలకు ఇతరులను ఎప్పుడూ దూషించవద్దని, ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, పరీక్షలలో మనం ఎలా రాస్తామనే అంశం మాత్రమే మనపై ఆధారపడి ఉంటుందని, మన పనిని మనం జాగ్రత్తగా, సరిగ్గా చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమపై నమ్మకం పెట్టుకోవాలని, ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని, మన స్నేహితులు ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారో అందులో వారికి అవసరమైన శిక్షణ అందించాలని, మనతో పాటు మన స్నేహితులు కూడా బాగా పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాయాలని, జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చిన సాధించాలని, గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు మోటివేషన్ స్పీకర్ నాగేశ్వర్ రావు పిల్లలకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతిని జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చొని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతం గుర్తుండేలా మంచి బహుమతిని అందించాలని, జీవితం అందమైనదని, ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని, కోపం, సోమరితనం వీడి ఎప్పటి పనులు అప్పుడు చేసే విధంగా అలవాటు చేసుకోవాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, నెల రోజులపాటు పూర్తిగా ముట్టుకోవద్దని, మనం చేయగలమనే కాన్ఫిడెన్స్ ను పెంచుకోవాలని, మనం అనుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి, విప్ లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలభిషేకం



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కులగల బిల్లును ప్రవేశ పెట్టిన సందర్భంగా మరియు అదేవిధంగా ఎస్సీ మరియు ఎస్సీ ఉప కులాల వర్గీకరణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆమోదం తెలిపిన సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్ర పటాలకు పాలభిషేకం చేయడం జరిగింది.మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డిమాట్లాడుతూ ఇట్టి బీసీ కులగణన ద్వారా బలహీన వర్గాలకు చెందిన ప్రజలు సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ రంగాలలో ముందుకు వెళ్లడానికి ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అదేవిధంగా ఎస్సీ మరియు ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం ద్వారా ఎస్సీలలో ఉన్నటువంటి వివిధ కులాల అన్నింటికీ న్యాయం జరుగుతుంది కావున ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా పిడుగు కృష్ణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గోదావరిఖనికి చెందిన పిడుగు కృష్ణ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ ఉత్తర్వులు చేశారు. నియామక పత్రాన్ని పిడుగు కృష్ణకు అందిస్తూ సత్కరించారు. తనను నియమించినందుకు తెలంగాణ ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లికొల్లూరి జగన్మోహన్ ముదిరాజ్ కి. మ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రగతి మత్స్యకారం సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తం శీనన్న ముదిరాజ్ గారికిలి నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్క ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ముదిరాజు బంధువులందరికీ నా మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ ముదిరాజ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు..

## శ్రీ నమ్మాల్వర్ల పరమపద ఉత్సవం ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

జ్యోతినగర్ ఎన్ .టీ.పి.సి. వైకుంఠపురం లోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లోశ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో, హరి హర దేవాలయం కమిటీ సహకారం తో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవ అధ్యయన మహోత్సవాలు లో భాగంగా శ్రీ నమ్మాళ్వార్ల పరమపద ఉత్సవం (మోక్షోత్సవం) , బుధవారం నాడు సాయంత్రం ఆలయ అర్చకులు శ్రీమాన్ వానమామలై రామా చార్యుల ఆధ్వర్యం లో అంగ రంగ వైభవంగా ప్రారంభమైంది.. ఇట్టి మహోత్సవం లో శ్రీమాన్ వంశీ కృష్ణమా చార్యులు, శ్రీమాన్ భరద్వాజ్ ,శ్రీమాన్ రామ శ్రీధర చార్యులు, శ్రీ శ్యామ శ్రీకాంత చార్యులు, శ్రీమాన్ రాజనరేందర్ శర్మ గార్లు,ఆచార్య అభిరామ్ గార్లు,ఆచార్య శ్రావణ్ కుమార్ గార్లు,హరి హర దేవాలయం కమిటీ సభ్యులు మరియు భగవద్ బంధువులు పాల్గొని, స్వామి వారి ఉత్సవం తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులైనారు.

## సావిత్రిబాయి పూలే ఫెలోషిప్ అవార్డు ఎపికైన మౌనిక



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం కార్పొరేషన్ ఏడవ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కంకణాల మౌనికరాజు భారతీయ దళిత సాహిత్య అకాడమీ సావిత్రిబాయి పూలే ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక య్యారు.గత పది సంవత్సరాల నుండివిస్తృతమైన సేవా కార్యక్ర మాలలో పాల్గొంటూ.పేదవారికి అండదండగా నిలుస్తూ.చదువులకు విద్యాదానం ఫీజులు కడుతూసామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న గుర్తింపుగఈ అవార్డుకు ఎంపిక చేసినట్లుడాక్టర్ పసుల రామ్మూర్తి తెలిపారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల సామాజిక బాధ్యత మరింత పెరిగిందని మౌనిక అన్నారు. అవార్డుల కోసం సామాజిక సేవ చేయడం లేదని మనిషిగా తన వంతు బాధ్యతను ఇస్తున్నానని అన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అందించిన ఎస్సై కొండా విజయ్

**మద్నూర్ / కామారెడ్డి మద్నూర్ న్యూస్**



ఉమ్మడి మండల గ్రామానికి చెందిన మొహమ్మద్ బషీర్ ఫోన్ ను పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వెలికి తీసి ఎస్సై కొండా విజయ్ అందించడం జరిగింది. బషీర్ తన యొక్క ఫోన్ ను పోగొట్టు కోవడంతో మద్నూర్ పోలీస్ స్టేషన్ వెళ్లి పోగొట్టుకున్న ఫోన్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీస్ శాఖ వారు నూతన సాంకేతిక పరిజ్ఞానం (సి.ఈ.ఐ.ఆర్.) ద్వారా పోగొట్టుకున్న ఫోన్ రాబట్టి అందించడం జరిగింది. బషీర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ వారు నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్ వెలికి తీసిన సందర్భంగా పోలీస్ శాఖ వారికి స్థానిక ఎస్సై కొండా విజయ్ కు మొహమ్మద్ బషీర్ ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## రైతు రాజులుగా మార్చడమే కాంగ్రెస్ లక్ష్యం గడుగు గంగాధర్



**మద్నూర్ / ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్ –కామారెడ్డి )**

నిజామాబాద్ కేంద్రంలోని మునుర్ కాపు సంఘంలో నిర్వహించిన రైతు సదస్సులో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో నలుమూలల నుండి రైతులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. రైతులను ఉద్దేశించి రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రాజులుగా మార్చడమే ప్రధాన ఉద్దేశం అనీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రూపాయలు మాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఉన్నటువంటి ప్రేమ అనీ తెలిపారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం లో రైతులకు రుణాలు మాఫీ కాకా రైతులు అప్పుల ఉబిలో మునగడం జరిగిందని తెలిపారు. రైతుల పట్ల చిత్తశుద్ధి, ప్రేమ, ఆప్యాత, రైతులకు మేలు కేవలం కాంగ్రెస్ పార్టీ చేసిన విషయాన్నీ సభ ద్వారా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి నుండి రైతుల ఖాతాలో ఎకరానికి 15 వేల రూపాయలు జమా చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకోవెల్లి చక్కెర ప్యాక్టరి పునర్ ప్రారంభం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా ఆదుకోవడం తో పాటు వారి సంక్షేమ అభివృద్ధి తొడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతన్నలు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 05:**

ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్ వైద్య సిబ్బందిని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కమలహాసన్ మాట్లాడుతూ ఈ నెల 10న జాతీయ నులి పుర గుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలందరికి అల్బెండజోల్ సింగిల్ డోస్ టాబ్లెట్లు ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. సమావేశంలో డాక్టర్ ఇంజమామ్, సూపరింటెండెంట్ రమేష్, సిహెచ్ ఓ రామ్ కిషన్, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలోకేంద్ర బడ్జెట్ ప్రతులు కాల్చి నిరసన ...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /తల్లాడ 5 (అక్షరంన్యూస్)**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తమకు అన్యాయం జరిగిందని కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా 90 శాతం ప్రజలు దేశ సంపద సృష్టికర్తలైన కార్మికులకు వ్యవసాయ కార్మికులకు రైతులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందని పేదలపై పన్నులు వేసి అతికొద్ది మంది కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెట్టే బడ్జెట్ అని విమర్శించారు బడ్జెట్ సమావేశాల్లో సంపద సృష్టికర్తలకు వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే ఈ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్రావు సిఐటియు నాయకులు గుడిపల్లి కృష్ణయ్య దడిపల్లి నరేష్ దడిపల్లి భరత్ గుడిపల్లి బిక్షం షేక్ జానీ దడిపెల్లి రాంబాబు చాపల రామారావు చాపల కృష్ణయ్య పోర్ల అద్దంకి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు అరెస్టు అప్రజా స్వామికం.. సిపిఎం

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 5 (అక్షరంన్యూస్)**



తల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని సర్పంచుల జేఏసీ నిర్ణయం మేరకు హైదరాబాదు బయలుదేరిన తల్లాడ మండల పరిధిలో ఉన్న సర్పంచులను ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు ఖండించారు. సర్పంచులు పదవీకాలం ముగిసి 13 నెలలు అయినా ఇంతవరకు వారు అనేక చోట్ల అప్పులు తెచ్చి గ్రామపంచాయతీకి అభివృద్ధికి వెచ్చించిన నిధులను విడుదల చేయాలని పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కరించకపోగా నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే సమస్యలను జటిలం చేయకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద జేపీసీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం

### కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగ నల్ల బ్యాడ్జిల్లా ప్రదర్శన





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులోభాగంగా బుధవారం గేట్ నెంబర్ టు వద్ద 500 మందికి నల్లబ్యాడ్జీలు దరించి కార్మికుల సమక్షంలో జేఏసీ నాయకులు నిరసన తెలిపారు 1)అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26000/- వేల రూపాయలు అమలు చేయాలని 2)4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని 3) ఇన్సూరెన్స్ రంగంలోని 100% రద్దు చేయాలని.ఎన్టిపిసి యాజమాన్యంతో 2018 అలాగే2022లో చేసుకున్న అగ్రిమెంట్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని 1) సీనియర్ కార్మికులకు ప్రమోషన్ మరియు ఐటిఐ చేసిన కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు పరచాలని 2) మెడికల్ టెస్టుల పేరుతో అలాగే 60 సంవత్సరాల పేరిట కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే విధానాన్ని మానుకోవాలని కాంటాక్ట్ కార్మికులకు ఆరు నెలల గెట్ పాస్ లను పోలీస్ వెరిఫికేషన్ లేకుండా పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంకార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగాఈరోజు గేట్ నెంబర్ టు వద్ద కార్మికుల సమక్షంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నుంచి నాంసాని శంకర్ దండ రాఘవరెడ్డి ఐఎన్టీయూసీ నుంచి చందర్ ఐఎఫ్టియు నుంచి నాగభూషణం టీఆర్ఎస్ నుంచి ఇజ్జగిరి భూమయ్య గోదావరి ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నుంచి రహదారపు రాజ మల్లయ్య టిఎన్టియుసి నుంచి ఆలేటి శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఆరోగ్య ఉప కేంద్రంను సందర్శించిన డిఎంహెచ్ఓ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 05:**
మండలంలోని కంచనపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను డిఎంహెచ్ఓ కె.మల్లిఖార్జున రావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుత ఉన్నాయా.. లేదా అని పలవురిని అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు జరిగేటట్లు వైద్య సిబ్బంది. గర్బిణీలను చైతన్య పర్చాలని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు

## ఎస్ఐ శ్రీనివాస రావును సన్మానించిన -నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి సభ్యులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి05//అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో అయిజ పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన ఎస్ఐ శ్రీనివాస రావు ను బుధవారం నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి సభ్యులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, మండలంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. ప్రజలతో పోలీసులు ఫ్రెండ్లీగా ఉంటారని తెలిపారు. నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి.వీరన్న మాట్లాడుతూ యువత క్రికెట్ బెట్టింగులు, మట్కా, ఆన్లైన్ బెట్టింగులు ముసుగులో యువత మునిగి తేలుతున్నారని, ఆర్థికంగా చితికిపోయి బలవర్మరణాలకు పాల్పడుతున్నారని, కావున వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. పోలీసులు, మీడియా పరస్పర సహకారం తో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస చారి, జయన్న, బి.కె.సురేష్, మాల మునిస్వామి, శేఖర్ బాబు, రాజు, వీరేశ్, సతీష్, రవి, తులసి రాం, అమర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సాంకేతిక పద్దతులతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలి

### కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 05:**
అత్యాధునిక సాంకేతిక పద్దతులతో వ్యవసాయం చేసి రైతులు అధిక దిగుబడులుసాదించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలంలోని నిడిగొండ గ్రామంలో కేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ, నాగాపూర్ తో పాటు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణం గా రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగ బడి వస్తుందని, ఎప్పుడు ఒకే వంట కాకుండా కొత్త పంటలను సాగు చేయాలని, వరిలో సన్న రకం సాగు పట్ల ప్రత్యేక దృ 'ష్టి సారించాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సలహాలు, సూచనలను అనుసరించాలని సూచించారు. కోతులు. అడవి పందులు, పక్షుల బెడద నుంచి పంటలను సాంకేతిక పరిజ్ఞానంతో రక్షించుకోవాలని తెలిపారు. అంతకు ముందు కిసాన్ మేళాతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ. వివిధ కంపెనీల విత్తనాలు, ఎరువులు, సాంకేతిక ఉత్పత్తుల స్టాళ్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా. వ్యవసాయ అధికారి రామరావు నాయక్, వ్యవసాయ విశ్వవిద్యాలయం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి. యాదాద్రి భువనగిరి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు బి.అనిల్ కుమార్, వీరన్న, సతీష్ చంద్ర, సంధ్యకిశోర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాదా కిషన్ నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీదర్, వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ముహసిన్, ఏడిఏ లు వసంత సుగుణ, పరుశరాం నాయక్ పాల్గొన్నారు?.

## కృష్ణ,తుంగభద్ర నదులకు 6 టీఎంసీల నీటి విడుదలకై కర్ణాటక సిఎమ్ తో చర్చలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి05/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో కృష్ణ, తుంగభద్ర నదులకు 6 టి ఎమ్ సి ల నీటి విడుదల పై కర్ణాటక సి ఎమ్ సిద్దిరామయ్య ను కలవడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి బెంగళూరు వెళ్లారు. సాయంత్రం 7 గంటలకు సమావేశమై తుంగభద్ర నదికి 1 టి ఎమ్ సి, కృష్ణ నదికి 5 టి ఎమ్ సి లు సాగునీరు విడుదల కై చర్చించనున్నట్లు, నీరు విడుదలైతే గద్వాల, మఖ్తల్, కొల్లాపూర్, వనపర్తి రైతులకు సాగునీరు అందుతుందని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తెలిపారని అయిజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తనూరు జయ్యన్న అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, దాసరి తిమ్మప్ప, మేఘనాథ్ గౌడ్, అబ్రహం, రవీందర్, రవి, చిన్న పాగుంట, పెద్దింటి కిశోరె పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు అర్థికంగా ఎదగాలి...

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ -నైపుణ్యత సృష్టించి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం...

### వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణకు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం..

### మహిళ ప్రాంగణం సందర్శించి, శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి వారితో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**
నైపుణ్యతతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. బుధవారం ఖమ్మం నగరం టేకులపల్లిలోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలు కలెక్టర్ కు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతించారు. మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా ప్రాంగణం పరిసరాలను కలియతిరిగి కావాలసిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యాకోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటిషీయన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. మహిళలకు అందిస్తున్న స్వయం ఉపాధి సహకారానికి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరుకు కితాబు ఇచ్చారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్లో వృత్తి శిక్షణ పొందుతున్న మహిళలు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణనిచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ మహిళకు శిక్షణ అందించి జీవనోపాధి పొందే విధంగా మహిళా ప్రాంగణం ద్వారా పూర్తి భరోసా లభిస్తుందని తెలిపారు. ఆడపిల్లలు అర్థికంగా గొప్ప స్థాయికి ఎదగడం కోసం కేవలం ఉపాధి కల్పనలోనే కాకుండా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కూడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కేవలం శిక్షణ వరకే పరిమితం కాకుండా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ తర్వాత సబ్సిడీ రుణాలు కూడా ఇప్పించేందుకు మహిణా ప్రాంగణం సహకరిస్తుందని అన్నారు. ఎం పి హెచ్ డబ్ల్యు / ఏ.ఎన్.ఎం కోర్సుల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి , రెండవ ర్యాంకులు సాధించిన మహిళా ప్రాంగణం నర్సింగ్ విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మెమెంటోలను బహుకరించారు. విద్యార్థినులకు స్టడీ, ఉపాధి అవకాశాల మెటిరియన్ ను అందించారు. వరుసగా రెండో సారి కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులను మహిళా ప్రాంగణం కైవసం చేసుకున్నందేకు కృషి చేసిన మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ను శాలువాతో కలెక్టర్ సన్మానించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులు, శిక్షణ పొందుతున్న మహిళాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది సరస్వతి, స్పందన, హిమ బిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, పల్లవి, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.











## కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం..


### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు

### మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ లను అమలు జరపాలి




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**
మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాం' ను ఎదిరించిన మఖ్దూం మొహియుద్దీన్



**అక్షరం ప్రతినిధి ,సుల్తానాబాద్,ఫిబ్రవరి 5.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

మొహియుద్దీన్ భారతదేశంలోని హైదరాబాద్ సంస్థానంలోని మెదక్ జిల్లాలోని ఆందోల్ గ్రామంలో జన్మించారు. అతను 1936లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీని పొందాడు. అతను హైదరాబాద్‌లో ప్రోగ్రెసివ్ రైటర్స్ యూనియన్‌ను స్థాపించాడు. కామ్రేడ్స్ అసోసియేషన్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో చురుకుగా ఉన్నాడు. 1946-50 మధ్య కాలంలో నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా తన గళం విప్పారు. విలేకరిగా నిజాంకు వ్యతిరేకంగా వ్యాసాలు రాసిన ఆయన, కవిగా నిజాం నిరంకుశ విధానాలను ఎండగడుతూ పలు కవితలను కూడా రాసి, ప్రజల్లో నిజాంపై వ్యతిరేకతను పెంపొందించారు. ఏ జంగ్ హై.. జంగ్ హీ ఆజాదీ' అనే కవిత ద్వారా దేశవ్యాప్తంగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ తిరుగుబాటులో ముందంజలో ఉన్నాడు.మఖ్దూమ్ అద్భుతమైన బహుముఖ ప్రజ్ఞ కలిగిన ఉర్దూ భాషా కవిగా ఎదిగాడు. ఆయనకు 1969లో ఉర్దూలో సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆయనను విప్లవ కవి' అని పిలుస్తారు. ఆయన గజల్స్ అనేక హిందీ చిత్రాలలో ఉపయోగించబడ్డాయి . మఖ్దూమ్ బాల్యం మిశ్రమ స్వభావం కలిగి ఉంది. అతని తండ్రి కేవలం ఆరు సంవత్సరాల వయసులో మరణించాడు మరియు తల్లి మరొక వ్యక్తిని వివాహం చేసుకుంది. అతని మామ అతని సంరక్షణ బాధ్యతలు స్వీకరించి అతనికి ఉత్తమ విద్యను అందించేలా చూసుకున్నాడు. మఖ్దూమ్ పిల్లల పట్ల చాలా దయగలవాడు,వారిని చాలా ప్రేమించాడు, ఎందుకంటే అతను చాలా చిన్న వయస్సులోనే అనాథగా మారాడు, బహుశా అతనికి పిల్లల భావాలు బాగా తెలుసు. అతను తన గ్రామంలోని పాఠశాలలో మతపరమైన విద్యను పొందాడు,తరువాత బ్యాచిలర్స్ ,మాస్టర్స్ డిగ్రీ కోసం హైదరాబాద్ నగరానికి వెళ్లాడు. విద్య పూర్తి చేసిన తర్వాత అతను హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకుడు. భారతదేశంలో విలీనం కావడానికి అప్పటి హైదరాబాద్ రాచరికానికి వ్యతిరేకంగా కూడా ర్యాలీ చేశాడు. ప్రజలను స్వేచ్ఛ కోసం మేల్కొలిపి నవాబు రాచరిక పాలనను ప్రతిఘటించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛా భారతదేశం కోసం పోరాటంలో పాల్గొన్నాడు.1946%-%1947 తెలంగాణ తిరుగుబాటుకు ఆయన రూపశిల్పులలో ఒకరు. అందువల్ల అతను భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు అని కూడా పిలువబడ్డాడు. భారతదేశం అంతటా అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడు. ఆయన సన్నిహితులలో రాజ్ బహదూర్ గౌర్, సయ్యద్ సిబ్టే హసన్, సహేర్ లుధియాన్వి, షకీల్ బదాయుని, సజ్జాద్ జహీర్, డబల్యూఎస్.ఏ.డాంగే ఉన్నారు. హైదరాబాద్ యొక్క ఐదవ మినార్ అని ప్రేమగా పిలువబడ్డాడు. ఆయన రష్యా గొడుగు కింద ఉన్న దాదాపు అన్ని యూరోపియన్ దేశాలను పర్యటించారు, చైనాను కూడా సందర్శించారు. అతను పేదల అభ్యున్నతికి, వారి ఆశయాల కోసం పోరాడటానికి ఆయన అంకితభావంతో భారతదేశం అంతటా గుర్తుండి పోయారు. ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పటికీ ఆయనకు ఇల్లు లేదు.ఆయన 5 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా కూడా ఉన్నారు 1969లో న్యూఢిల్లీ లో కమ్యూనిస్ట్ పార్టీ హైకమాండ్ నిర్వహించిన సమావేశానికి హాజరైనప్పుడు మఖ్దూం తీవ్రమైన గుండెపోటుతో మరణించారు.గతం లో మఖ్దూం మొహియొద్దీన్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎన్టీఆర్, హైదరాబా ద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయించారు. ఈ నాటికి మఖ్దూం ఎందరికో స్ఫూర్తి దాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు.ఆయన జయంతి 4 ఫిబ్రవరి సంధర్భంగా నివాళులర్పిస్తూ..

## జిల్లా వెబ్ సైట్ నందు పూర్తి వివరాలు పొందుపరచాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి-5 అక్షరం న్యూస్**

జిల్లాకు సంబంధించిన స్కీమ్స్, ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎన్ఐసి వారికి జిల్లా అధికారులు అందజేసినచో జిల్లా వెబ్సైట్ నందు పొందుపరచడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో లిఅదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, డి. వేణు తోలి కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందించే సమాచారాన్ని ప్రతి సోమవారం వెబ్సైట్ నందు అప్డేట్ చేయడం జరుగుతుందని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే హెల్ప్ డెస్క్ కు జిల్లా అధికారులు తమ యొక్క కార్యాలయం ద్వారా నిర్వహించే స్కీమ్స్, ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన బ్రోచర్లను, సమాచారాన్ని అందించిన చో హెల్ప్ డెస్క్ నందు డిస్ప్లే చేయడం జరుగుతుంది. అదేవిధంగా తమ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి యొక్క ఫోన్ నెంబర్ ను హెల్ప్ డెస్క్ కు అందించాలని,పాత పెండింగ్ ఫైల్స్ మరియు పనిచేయని ఎలక్ట్రానిక్ వస్తువులను డిస్పోజ్ చేయాలని, ప్రతి కార్యాలయంలో అధికారి మరియు సిబ్బందికి సంబంధించి వారి యొక్క పేరు హోదాతో కూడిన నేమ్ ప్లేట్లను తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎం.ఎల్.సి ఎలక్షన్ కు సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ట్రాన్స్పోర్ట్ బ్యాలెట్ పేపర్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ లకు సంబంధించిన ప్రణాళికను ఇప్పటినుండే రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ. గంగయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి తహసీల్దార్ గా డి.రాజయ్య



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 05 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండల తహసీల్దార్ గా డి.రాజయ్య బుధవారం విధుల్లో చేరారు మంగళవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన బదిలీ ల్లో భాగంగా పెద్దపల్లి లో తహసీల్దార్ గా విధులు నిర్వహించిన రాజ్ కుమార్ ను మంథని కి బదిలీ చేయగా అక్కడ విధులు నిర్వహిస్తున్న రాజయ్య ను పెద్దపల్లి కి బదిలీ చేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజయ్య బుధవారం విధుల్లో చేరారు. డిప్యూటీ తహసీల్దార్ లు విజేందర్, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ రాజి రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాకేత్, అర్ఐ లు రాజిరెడ్డి, భాను తో పాటు సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఏసీపీ గజ్జి కృష్ణ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 05 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్ద గల జిల్లా కోర్టు పక్క గల్లీలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కెమెరాలను బుధవారం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన కాలనీ ప్రజలకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు ఇదే స్ఫూర్తితో ప్రజలకు అవగాహన కల్పించి ఇతర ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయని అన్నారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలను పనిచేసే విధంగా మెయింటెనెన్స్ చేయాలని సీసీ కెమెరాలను మొబైల్ కు కనెక్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతమైన స్కేటింగ్ క్రీడాకారులకు

# బీజేపీ నేత కందుల సంధ్యారాణి ఘన స్వాగతం..!

**జ్యోతి నగర్ ఎన్ టి పి స ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తమిళనాడు లోని మధురైలో 24వ నేషనల్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్ షిప్ 2025 పోటీలు జరుగగా స్కేటింగ్ పోటీల్లో విజయాన్ని సాధించి మొదటి సారి గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన విద్యార్థులకు బుధవారం బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా లిసంధ్యారాణిలి మాట్లాడుతూ ... స్కేటింగ్ పోటీలు తమిళనాడు స్టేట్ లోని మధురైలో నిర్వచించగా, అందులో మన తెలంగాణ టీమ్ 4 స్థానం దక్కించుకున్నందుకు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసారు.విజేతల విజయాన్ని ప్రశంసిస్తూ, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు.మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు స్కేటింగ్‌లో ప్రతిభ కనబరచి గెలుపొందడం గర్వకారణం అని, క్రీడల్లో భాగస్వామ్యం విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది అన్నారు. బీజేపీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది" అని తెలిపారు.మన తెలంగాణ రాష్ట్రం నుండి 38 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో మన గోదావరిఖని ప్రాంతం నుండి తెలంగాణ స్టేట్ సెక్రటరీ తరుణ్ కిషోర్ మరియు ఎస్ టి కే అకాడమీ కోచ్ రామ్ విఘ్నేష్ అధ్వర్యంలో 8 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని పలువురు విద్యార్థులు మెడల్స్ సాధించదం జరిగిందన్నారు... శ్రీనిధి, గీతిక్, సాయి రశిత గోల్డ్ మోడల్స్ సాధించగా, సహస్ర,అక్షయసాయి, హ్మన్నా, అకీరా నందన్,సాయి రశిత బ్రౌన్ మెడల్స్ సాధించారనీ తెలియజేసారు..ఇందులో అకీరా నందన్, సాయి రశిత విద్యార్థులు ఇంటర్ నేషనల్ కి సెలక్ట్ కావడం విశేషం అన్నారు... ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న




తెలంగాణ స్టేట్ సెక్రటరీ తరుణ్ కిషోర్ ఎస్ టి కే అకాడమీ కోచ్ రామ్ విఘ్నేష్ గర్లని అభినందించారు..ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, కోమల మహేష్, కుర్ర రాజేందర్, రాకేష్, ప్రవీణ్, అపర్ణ, పద్మ మచ్చవిశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేతకానిలకు 7 శాతం రిజర్వేషన్ అమలు పరచాలి



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్**

నేతకానిలకు ప్రత్యేక గ్రూపు కేటాయించి 7 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హలో నేతకాని టీజీ కామెర ప్రకాష్ అధ్యక్షతన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సమత సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న ఎస్సీ వర్గీకరణకు శాసన మండలి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. నేతకానిలు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల నుండి 18 లక్షల వరకు ఉన్నారని, ఈ లెక్క తీసుకోకుండా పాత లెక్క ప్రకారం, రిజర్వేషన్ ఎలా అమలు పరుచుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన లెక్కలలో నేతకాని కులస్తుల సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా 1,33,072 మంది ఉన్నారని, 2.55 శాతంగా ఉందని, ఇది తప్పుల తడఖ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశం మీద రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పేగ శ్రీనివాస్, రామగుండం మహిళా అధ్యక్షురాలు కామెర పద్మ, ప్రచార కమిటీ చైర్మన్ కుమ్మరి మల్లేష్, పెద్దపల్లి జిల్లా నాయకులు మాదాసు సుధాకర్, సమత సైనిక్ దళ్ నాయకులు కుమ్మరి యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధమనే అనుమానంతో వ్యక్తిపై కత్తితో దాడి

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనైనదని ఎస్ఐ శ్రీనివాసరావు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి05/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ మండల కేంద్రంలోని భరత్ నగర్ లో గూడు భాష, నేసే మాస్ పక్క పక్కన నివశిస్తున్నారు. నేసే మాస్ గూడు భాష భార్య కైరున్నిసా తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానం తో ఎప్పటికైనా మాస్ ను చంపుతానని వారం క్రితం బెదిరించాడు. అదే విషయం మనసులో పెట్టుకొని బుధవారం ఉదయం 8.20 నిమిషాలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో కత్తితో మాస్ పై దాడి చేసి కడుపులో, ఎడమ చేతిపై పొడవగా రక్తం గాయాలయ్యాయని మాస్ తల్లి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనైనదని ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు ఫిబ్రవరి 15లోగా దరఖాస్తు చేసుకోవాలి...

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**

ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోగా అందజేయాలని రవి బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-05 అక్షరం న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రిలో 100 శాతం ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఫస్ట్ ,సెకండ్ ఎ న్ సి సబ్ సెంటర్ లోనే అందించాలని డెలివరీ కి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ (%చీజణ%,) ఉన్న వారిని ఫిబ్రవరి నెల ఆఖరి వరకు పూర్తిగా గుర్తించి వైద్యం అందించాలని, షుగర్ పేషెంట్లను మానేటరింగ్ చేసి వారికి కావాల్సిన వైద్యం, మందులు అందించాలని అన్నారు.%ఐదీ% పరీక్షలకు సంబంధించి 100 రోజుల ప్రణాళికను తయారు చేసుకోవాలని తెమడ పరీక్ష నిర్వహించిన తరువాత రిపోర్ట్ తొందరగా అందే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణం పూర్తయిన పల్లె దావఖానాలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రతిరోజు సబ్ సెంటర్, పల్లె దావఖానాలను తనిఖీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహిక కమిటీలో ఎస్సీ ,ఎస్టీ సబ్సిడీలు ఆమోదించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -05 అక్షరం న్యూస్**

జిల్లా పారిశ్రామిక ప్రోత్సా హక కమిటీ లో ఎస్సీ ఎస్టీ సబ్సిడీలను త్వరి తగతిన ఆమోది ంచాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అధికారులను ఆదేశించారు. బుధ వారం రోజున ఇండస్ట్రి యల్ అధికారులు, బ్యాంక్ అధికారులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలి జిల్లాలో పెండింగ్లో ఉన్న జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహిక కమిటీలోని ఎస్సీ ఎస్టీ సబ్సిడీలను త్వరితగతిన ఆమోదించాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ లో జిల్లాలోని పదివేల మంది నిరుద్యోగ యువతలను గుర్తించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోర్టల్ లో వారి వివరాలను ఏప్రిల్ మాసం లోపు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద పెండింగ్లో ఉన్న అప్లికేషన్లను వెంటనే ఆమోదం తెలపాలని అన్నారు.లిఅనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో మరియు బ్యాంకర్లతోలి సమావేశం నిర్వహించి (కెసిసి) కిసాన్ క్రెడిట్ కార్డు లో పాలిచ్చే గేదలు కలిగి ఉన్న రైతులకు ప్రతి వెటర్నరి డాక్టర్ 250 మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎంఈజీపి లో ఒక్కొక్క వెటర్నరి డాక్టర్ ఒక డైరీ యూనిట్ ప్రపోజల్ పంపించాలని, పశువుల పాకల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శ్రీనిధి పథకం కింద పాడి గేదెలు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపాలని, రైతులకు వీటిపై అవగాహన కల్పించి ప్రతిపాదనలు వేటర్నరీ డాక్టర్ వద్దకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇన్చార్జి ఏడి ఇండస్ట్రీస్ కీర్తి కాంత్, ఎల్ డి ఎం వెంకటేష్, జోనల్ మేనేజర్ టీజీ ఐఐ సి పద్మజ, సంబంధిత శాఖల అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నక్సలైట్లను ఎదురించి సిద్దాంతంకోసం పనిచేసిన కాషాయవాదులు



-కార్యకర్తల త్యాగ ఫలితమే ఈనాటి బిజెపి..
-జిల్లాలో పునర్వైభవస్థితిని సాధిస్తాం..
-బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి..

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి05 అక్షరం న్యూస్**
బిజెపిలో పనిచేస్తే చంపుతామని నక్సలైట్లు కొట్టిన దెబ్బలు తట్టుకొని కూడా సిద్ధాంతమే ఊపిరిగా పనిచేసిన కార్యకర్తల త్యాగఫలితమే ఈనాటి అత్యున్నతస్థితికి కారణమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు పెద్దపల్లి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం కర్రె సంజీవరెడ్డి తొలిసారి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ 30యేళ్ళుగా పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి నిబద్దతతో పనిచేసి జిల్లా అధ్యక్షుడిగా సంజీవరెడ్డి బాద్యతలు చేపట్టడం గొప్ప విషయమన్నారు జాతీయపార్టీ బాద్యతలు మోయడం సామాన్యమైన విషయం కాదని సమర్థవంతంగా పనిచేసి కార్యకర్తలకు ప్రజలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉంటుందని గుజ్జుల మార్గదర్శనం చేశారు రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఆయన ప్రతీ కార్యకర్త ప్రజాప్రతినిధిగా గెలిచి ప్రజలకు దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు దేశ ప్రజలంతా బిజెపిని కోరుకుంటు న్నారని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కార్యకర్త వినియోగిం చుకోవాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నివేళలా కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ ఎదుగుదలకు పాటు పడాలని గుజ్జుల కోరారు అనంతరం సంజీవరెడ్డి మాట్లాడు తూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాద్యతలను అప్పగిం చిన పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానని జిల్లాలోని పెద్దపల్లి రామగుండం మంథని నియోజకవర్గాల్లో కమలం జెండాను ఎగురవేసేలా ప్రణాళికలు చేస్తానని ధీమా వ్యక్తం చేశారు ఉపాధ్యాయ పట్టాబద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమయ్యిందని జిల్లాలో పెద్దమొత్తంలో మెజారిటీ తీసుకువస్తామని సంజీవరెడ్డి పేర్కొన్నారు త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి సమావేశం జరపనున్నట్లు ఆయన వివరించారు. వర్గపోరును ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని అందరిని కలుపుకొని పార్టీని గెలుపు తీరాలని చేర్చుతానని పార్టీ లైన్ దాటే వారిపై చర్యలు తప్పవని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేడారం మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య రామగుండం నియోజవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి సీనియర్ నాయకులు మేరుగు హన్మంతుగౌడ్ పల్లె సదానందం పర్శ సమ్మయ్య వెల్లంపల్లి శ్రీనివాసరావు కోమల్ల వాసు అక్కెపల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్ కుమార్ జంగ చక్రధరరెడ్డి ఆడెపు స్వతంత్రకుమార్, మంథని క్రిష్ణ మౌటం నర్సింగం శాతరాజు రమేష్ ఎండి ఫహీం మొలుగూరి రాజవీరు ముస్త్యాల సంతోష్ రెడపాక క్రిష్ణ అమరగాని ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మహిళా క్రికెటర్ గొంగడి త్రిష...

అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన త్రిష ను అభినందించిన.. ముఖ్య మంత్రి. భవిష్యత్ లో దేశం తరుపున మరింతగా రాణించాలని ఆకాంక్ష.. క్రికెటర్ త్రిష కు కోటి రూపాయల నజరానా ప్రకటించిన ముఖ్యమంత్రి..







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)**
అండర్ 19 వరల్డ్ కప్ టీం మెంబర్ తెలంగాణ కు చెందిన ధృతి కేసరి కి 10 లక్షల రూపాయల నజరానా ప్రకటించిన సీఎం.అండర్ 19 వరల్డ్ కప్ టీం హెడ్ కోచ్ నౌషీన్,ట్రైనర్ షాలినికి పది లక్షల చొప్పున నజరానా.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, సీఎం సెక్రటరీ షానవాజ్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటికి శ్రీ సాయి గజనా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 5 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ గాంధీనగర్ శ్రీ సాయి గజనన ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ముళ్లపాటి సీతారాములు దంపతులను ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ముళ్లపాటి సీతారాములు మా ఉత్సవ కమిటీ సభ్యు డై నందుకు మేము ఎంతో గర్వపడుతున్నామని అంతేకాక వార్డు మెంబర్ , ఎంపీటీసీ, మున్సిపాలిటీ కౌన్సిలర్ , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా వైరా ప్రాంతానికి సేవ లందించారని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి ముళ్లపాటి సీతారాములని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ముళ్ల పాటి. సీతారాములు మాట్లాడుతూ సాయి గజనన ఉత్సవ కమిటీ లో సభ్యుడైనందుకుగర్వపడుతున్నానని, వైరా ప్రాంత ప్రజల దీవెనలు, గణనాథుని ఆశీస్సులతో మీకుసేవ చేసే అదృష్టం నాకు లభించిందని , మీఅభిమానాన్ని నేను ఎప్పటికీ మరిచిపోనని మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.



## ధాన్యం బోనస్, రైతు భరోసా, రుణమాఫీ డబ్బు

# రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:- ధాన్యం బోనస్, రుణమాఫీ, రైతు భరోసా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.బుధవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతు రుణమాఫీ 60%, ధాన్యం బోనస్ 70%, రైతు భరోసా 96% పెండింగ్లో ఉందని అన్నారు . రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందించే రైతు బంధు పేరు మార్చి భరోసా చేసిన మూడు వ్యవసాయ సీజన్లో రైతులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటే ఒక సీజన్లో మాత్రమే రైతు భరోసా విడుదల చేసింది అన్నారు, రెండు సీజన్ ల పెండింగ్ ఉంటే పెంచిన మొత్తం తో వేయాల్సి ఉండగా కేవలం సగం మాత్రమే మండలం లో అతి చిన్న రెవెన్యూ గ్రామం లో రైతులకు భరోసా విడుదల చేసి మిగితా గ్రామాలను పెండింగ్లో ఉంచారు అన్నారు. డిసెంబర్ 10 నుంచి ధాన్యం విక్రయం చేసిన రైతులకు బోనస్ అందలేదు, జిల్లా లో 60 శాతం రైతులు కు రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి మాట నమ్మి రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు లకు అప్పు చెల్లించి రుణమాఫీ కాక, కొత్త అప్పు రాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు అని అన్నారు రుణమాఫీ, ధాన్యం బోనస్, రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లా 9 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కాక ఇబ్బందులు పడుతున్నారు అని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు హామీ ఇచ్చారు, మరో వారం రోజులు పాటు ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు మిర్చి రైతులు సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలి అని కోరారు, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతులకు, పేదలకు, కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని కేంద్ర బడ్జెట్ కి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10 హైదరాబాద్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు, తాతా భాస్కరరావు,బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్,ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ సహాయ కార్యదర్శులు గోడవర్తి నాగేశ్వరరావు బిక్కసాని గంగాధర్, సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి,మల్లేల సన్మధరావు, బాణాల శ్రీనివాసరావు, బింగ్గి రమేష్,కుసుపూడి మధు ,కోల్లేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఏసీపీ గజ్జి కృష్ణ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 05 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్ద గల జిల్లా కోర్టు పక్క గల్లీలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కెమెరాలను బుధవారం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన కాలనీ ప్రజలకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు ఇదే స్ఫూర్తితో ప్రజలకు అవగాహన కల్పించి ఇతర ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయని అన్నారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలను పనిచేసే విధంగా మెయింటెనెన్స్ చేయాలని సీసీ కెమెరాలను మొబైల్ కు కనెక్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## అనాధ బాలికలను బాల సదనంలో చేర్పించండి

### మహిళా వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి పి.వేణుగోపాల్ రావు

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 05 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలోని ఆనాధ బాలికలు తల్లి గాని తండ్రిని కాని కోల్పోయిన బాలికలు మరియు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్న బాలికల కోసం ప్రభుత్వ బాల సదనమును ప్రారంభించడం జరిగింది ఇందులో 6 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న పిల్లలకు అడ్మిషన్ ఇవ్వబడును పూర్తిగా ఉచిత వసతి భోజనం బట్టలు అన్ని ఇవ్వబడును. ప్రభుత్వ పాటశాలలో చేర్పించి చదివించడం జరుగుతుంది అటు పిమ్మట పై చదువుల కోసం కూడా శ్రద్ధ తీసుకోబడును పూర్తి అనాధ బాలికలకు వివాహ వయస్సు వచ్చిన తరువాత సరైన వరున్నిచూసి వివాహం కూడా చేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుంది కావున తమ గ్రామంలో ఎవరైనా అనాధ బాలికలు తల్లి గాని తండ్రిని కాని కోల్పోయిన బాలికలు మరియు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్న బాలికల సమాచారం కొరకు ఈ కార్యాలయంనకు తెలిపితే సి.పి.ఎస్ సిబ్బంది వారి వద్దకు వెళ్లి వారిని తీసుకొని వచ్చి బాల సదనంలో చేర్పించి వారి బాగోగులు చుసుకోనగలము అని మహిళ వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి పి.వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు

# కుల గణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు...

### మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు
### సర్వేను పారదర్శకంగా.. శాస్త్రీయంగా నిర్వహించాం
### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో కోరారులి. ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు. 'కులగణన సర్వే ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటికెళ్లి వివరాలను సేకరించాం. ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించాం. అయినా.. కొందరు పనిగట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అని విమర్శించారు. 'అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ను అశాస్త్రీయంగా నిర్వహించింది. పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసింది. సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేకపోయారు. శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు. ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు. అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం ఎంత వరకు సమంజసం' అంటూ ప్రశ్నించారు. 'ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికీ.. ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే. మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం. రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని స్పష్టం చేశారు. 'రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం. కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధిని నిరూపించుకుంటాం. మరి.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా..?' అంటూ ప్రశ్నించారు. 'రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశాం. అందులో కుల గణన కూడా ఒకటి. అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నా. మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు' అని ప్రతిపక్షాలకు సూచించారు..

## రాజరాజేశ్వర దేవస్థాన అధ్యక్షులుగా బండారు నరేంద్ర....



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 05(అక్షరంన్యూస్):** మండలం లో గల సీత%శీ% పేట గ్రామానికి చెందిన శ్రీ రాజ రాజేశ్వరా దేవస్థాన ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. బుదవారం దేవస్థానంలో సమావేశమైన సభ్యులు తొలుత పలు అభివృద్ధి అంశాలపై , శివరాత్రి మహొత్సవం గురించి చర్చించారు. అనంతరం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారు నరేంద్ర, కొండేరు .వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా అరే శంకరయ్య , ప్రధాన కార్యదర్శి గా బండారు రామ చందర్ రావు, కోశాధికారిగా అరే లెనిన్ ప్రసాద్, కొండేరు కృష్ణ మూర్తి ,16 మంది సభ్యులుతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు బండారు నరేంద్ర, కొండేరు వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ ... రాబోయే శివరాత్రి మహొత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా , ప్రజలకు ఎటువంటి సమస్యలు కలగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని తెలిపారు.. ఆలయ అభివృద్ధి కొరకు ఏమైనా చేస్తాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాజ రాజేశ్వరా ఆలయ నూతన కమిటీ అధ్యక్షులు బండారు నరేంద్ర, కొండేరు వెంకటేశ్వర్లు, అరే శంకరయ్య, బండారు రామ చందర్ రావు, లెనిన్ ప్రసాద్, కృష్ణ మూర్తి, పాల్గొన్నారు

# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్

**వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు**

చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్ )

చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో

బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేక%శీ% కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యంఇచ్చారని, 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త అని, 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని,కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ అన్నారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్, జిల్లా కోశాధికారి వైద రామాంజం మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నరు.ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ



నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు , కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్, సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్,సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు,ప్రణయ్,ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య,అనిల్ శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ సైనిక్ స్కూల్ 6 వ తరగతి ప్రవేశము కి నేడే చివరి తేదీ



చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్ )

సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల,రుక్మాపూర్ లో 2025-26 విద్యా సంవత్సరానికి అన్ని కులాల నుండి ఐదవ తరగతి (ఈ విద్యా సంవత్సరం) చదువుతున్న విద్యార్థులు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష వ్రాయడానికి దరఖాస్తు చేసుకొనవచ్చును.ప్రవేశ పరీక్షలో ఎన్నికైన విద్యార్థులకు మెడికల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్ లలో అర్హత సాధించిన వారికి అడ్మిషన్ లభించును.దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ నెల 6వ తేదీ వరకు గడువు పొడిగించిన్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకో గలరని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కె. సి. రావ్, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి తెలిపారు.

## రవాణారంగ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలి..

**ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 5 / అక్షరం న్యూస్ - రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానికి ఏఐటీయూసీ కార్యాలయం 'శేషగిరి భవన్'లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ ఆటో, ప్రవేటు వాహనాలను నడుపుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న రవాణారంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తరహాలో రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులు ఉద్యమిస్తున్నా కేంద్రప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమబోర్డుపై తీర్మానం చేసి కేంద్రంపై వత్తిడి తేవాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికులు నష్టపోతున్నారని ఈ నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రతి కార్మికుడికి రూ.12వేలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఈ చలాన్లు, పన్నుల నుంచి మినహాయించాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు బత్తులు సత్యనారాయణ, మర్రి కృష్ణ, భాస్కర్ జనార్ధన్, ఆరెల్లి కృష్ణ, నరసింహ గణేష్, చింటూ, కోటి రామరాజు, రాజు, రాంబాబు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన ఎస్సై కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



-ప రా మ ర్శిం చి న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కొక్కుల శ్వేత మంగళవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను బుధవారం రోజున వారి స్వగృహం అయిన ఆర్నకొండ పరామర్శించారు.

ఈ సందర్భంగా కుటుంభ సభ్యులని పరామర్శించి, కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వంతో మాట్లాడి ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా కల్పించి,తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,దితరులు పాల్గొన్నారు.



చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్ )

మంగళవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం చొప్పదండి నందు రెండవ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 నిర్వహణ కోసం చొప్పదండి గ్రామపంచాయతీల పరిధిలోని వార్డుల వారీగా సప్లమెంటరీ అనుబంధ ఓటర్ల నవీకరణ -2 నిమిత్తము వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి పలు పార్టీల మండల అధ్యక్షులు,ఎంపీడీఓ ఆర్ . వేణుగోపాలరావు,పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది ఇట్టి కార్యక్రమానికి హాజరైనారు,

## మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి ...

**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్.**



హైదరాబాద్ / ఫిబ్రవరి 5 / అక్షరం న్యూస్ -

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాలు ఇందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర నాయకులు లింగబత్తిని కృష్ణ, ముత్యం ముఖేష్ గౌడ్, వెల్తూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కామేష్ శక్తి ఏంటో నిరూపిస్తాం..

**జేబీపీ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 5 / అక్షరం న్యూస్ - :తెలంగాణ రాష్ట్రంలో జేబీపీ వినూత్న రాజకీయ శక్తిగా ఎదగనుందని అందుకు అనుగుణంగా హైకోర్టు న్యాయవాది సీనియర్ నాయకులు యెర్రా కామేష్ ను విస్తృతంగా వినియోగించుకుంటామని జెబిపి జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం విజయవాడలోని జాతీయ పార్టీ కార్యాలయంలో బీఎస్పీకి రాజీనామా చేసిన మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తన అనుచరులతో కలిసి జైభీమ్ రావు భారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాయకులు కామేష్ ను అన్ని పార్టీలు కేవలం తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక నూతన రాజకీయ శకానికి నాంది పలకనుందని అందుకు తొలి అడుగుగా సీనియర్ నాయకులు కామేష్ చేరిక జరిగిందని తెలిపారు. పార్టీని ముందుండి నడిపించే క్రమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలను కామేష్ కు అప్పగించడం జరుగుతుందని తెలిపారు.కామేష్ తో పాటు గంధం మల్లికార్జున రావు, నాగుల రవికుమార్, వినయ్, సోను, కొండా రాజేష్,మద్దిరాళ్ళ కిషోర్, బన్ను,నీలం సుబ్బారావు తదితరులు పార్టీలో చేరారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి..

- **వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..**
- **పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 5 / అక్షరం న్యూస్ : -

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీ స్త్రీల వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపర్డెంట్ సరళ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## త్రిషకు ప్రభుత్వ సహాయం పట్ల హర్షం .. తోటమల్ల బాలయోగి నెహ్రూ కప్ వ్యవస్థాపకులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ : ప్రపంచ కప్ అండర్ -19 మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను కైవసం చేసుకోవడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి రూ.1 కోటి ఆర్థిక సహకారం ప్రకటించటం పట్ల నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని భద్రాచలంకు చెందిన యువతి గొంగడి త్రిష నిరూపించిందని, అలాగే తమ బిడ్డలను లక్ష్యాల వైపు నడిపించాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలో...త్రిష తండ్రి రామిరెడ్డి కుటుంబం కళ్లకు కట్టినట్లు చూపించిందని నేటి యువతకు త్రిష మార్గదర్శకమని తెలిపారు. భవిష్యత్తులో త్రిష మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలంలో త్వరలో త్రిష అభినందన సభఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సంపన్నులకు దోచి పెట్టే బడ్జెట్. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ : ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సిఐటియు, ఐద్వా,వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలోభద్రాచలంలో నిరసన కార్యక్రమం చేపట్టి బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఐద్వా జిల్లాఅధ్యక్షురాలు డి.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులుకె.బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకుమహిళలకు,సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. సంపన్న వర్గాలకు, పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్ గా ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందని అన్నారు.ప్రజలకొనుగోలుశక్తిపంచేప్రతిపాదనలు బడ్జెట్ లోలేవనిపెర్కొన్నారు. దేశ సంపదనంతా కార్పోరేట్లకు దోశ పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పేదరికం, నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ బడ్జెట్ వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గాన్ని నట్టేట ముంచుతూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ఆర్థిక దివాలా కోరు తనానికి నిదర్శనమని అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిందని ఈ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా బిజెపి విఫలమైందన్నారు. తక్షణమే కార్మిక కర్షక వ్యతిరేకమైన బడ్జెట్ ను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పనిగంటలుపెంచి పెట్టుబడిదారులకు లభాలుపెంచే చర్యలనుబడ్జెట్ లోప్రతిపాదించటం దుర్మార్గమైనచర్యగానాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యంబినర్సారెడ్డి, వ్యవసాయకార్మికసంఘం నాయకులు గడ్డం స్వామి, ఐద్వానాయకురాళ్ళు ,యు.జ్యోతి,జి.జ్యోతి,కెవిపియస్ నాయకులు కోరాడ శ్రీను సిఐటియునాయకులువేణు ,అజయ్,రాయల. రాములు,యంవి.యస్ నారయణ,గజ్జలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ : హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాదపూర్వకంగా కలిశారు ఐసీసీ అండర్ 90 టీ 20 ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రతిభకనబరిచిన త్రిషను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కోటి రూపాయలు నజరానా అందించారు అండర్ 19 ప్రపంచ కప్ టీం లో మరో సభ్యురాలు ధృతి కేసరి టీం హెడ్ కోచ్ నౌషిన్ ట్రైనర్ శాలినికి 10 లక్షల చొప్పున ప్రకటించారు త్రిషను సత్కరించిన సీఎం భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆశించారు టి 20 వరల్డ్ కప్ టోర్నీ ఆరంభం నుంచి ఆల్ రౌండ్ ప్రదర్శనలో త్రిష అదరగొట్టింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీ నిర్వహించిన.. ఏఎస్ఐ సిరికొండ సుధాకర్



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఏఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు.ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు,

# విద్య రంగాన్ని సంక్షోభం లోకి నెడుతున్న ప్రభుత్వాలు

- పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్
- భద్రాచలంలోపి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ : దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సందర్భంగా భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ లు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు, కుల,మత గణన లాంటి రాజకీయాలకు ఇస్తున్న విలువ ప్రభుత్వవిద్య రంగ బలోపేతానికి ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పేద విద్యార్థుల భవిష్యత్, జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు విరుద్ధంగా, వివిధ రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నదని తెలిపారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధులు లేక, నాణ్యమైన పరిశోధనలు జరుగక, పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు లేక విద్యా వ్యవస్థ కుంకుపడుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి, విద్య వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం ,రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ,ప్రొఫెసర్ పోస్టులన్నింటిని శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ ర్యాలీ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శించిన డప్పు డాన్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటీ పృధ్వి, బి .భాస్కర్, నరేందర్, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, అఖిల్, ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్, వినోద్ సంధ్య, గణేష్, కావ్య, రమేష్, సీతారాం, రాకేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి వర్గీకరణ బీసీ కులగణన బిల్లును ఆమోదించినతెలగవరం గ్రామంలో సంబరాలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)

ఎస్.సి వర్గీకరణ బీసీ కులగణన బిల్లును ఆమోదించిన...తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..ఎస్సీల చిరకాల కోరికైనటువంటి ఎస్సీ వర్గీకరణ బిల్లును మరియు బీసీల దశాబ్దాల పోరాటం బిసీ కులగణన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క.,వ్యవసాయ శాఖ మంత్రి.మతుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా తల్లాడ మండలం తెలగవరం గ్రామం నందు సంబరాలు నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదించేందుకు కృషి చేసినటువంటి పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా తెలగవరం గ్రామ ఎస్సీ కాలనీ నాయకులు.ప్రజలు. పిల్లలు. పెద్దలు. పాల్గొని టపాసులు కాల్చి. మిఠాయిలు తినిపించుకోవడం తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తెలిపారు.

## ఉమ్మడి జిల్లా యువజన అధ్యక్షుడిగా రవీంద్ర చారి నియామకం



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు గా రవీంద్రా చారి. నియమించినట్లు తెలుగు వెలుగు సాహితి నివేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారుఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు గవర్నర్ అవార్డు గ్రహీత 24 సంవత్సరాలుగా సాహిత్య కార్యక్రమాల లో చురుగ్గా పాల్గొని అవార్డు ,రివార్డులు అందుకున్న బ్రహ్మశ్రీ బ్రాహ్మండ్లపల్లి రవీంద్రా చారి ని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులుగా నియమిస్తూ తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రవీంద్రా చారి చైర్మన్ పోలోజు రాజకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## కస్తూరిబా గాంధీ వసతి గృహం ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం లీగల్ / ఫిబ్రవరి 5 / అక్షరం న్యూస్ : - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం జూలూరుపాడు లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వసతి గృహంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ కు తెలిపారు. స్టాక్ రిజిస్టర్ సరిగా మెయింటైన్ చేయని హాస్టల్ వార్డెన్ పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, తనిఖీ లో పాల్గొన్నారు.

## గంజాయి కేసు లో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరంల కఠిన కారాగార శిక్ష



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం లీగల్ / ఫిబ్రవరి 5/ అక్షరం న్యూస్ : - గంజాయి కేసులో పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ (ఎఫ్.ఏ.సి. స్పెషల్ జడ్జి ఫర్ ఎన్. డి. పి. ఎస్.మొదటి అదనపు జిల్లా జడ్జి )పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జి.ప్రవీణ్ కుమార్ 2019 నవంబర్ 11న టేకులపల్లి సెంటర్లో వాహన తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కు చెందిన భూక్య రాము, బోడా సుమన్, నల్గొండ జిల్లా నార్కెట్పల్లి పల్లిపాడుకు చెందిన బొంతు శంకరయ్య పసుపు రంగు గల టిఆర్ నెంబర్ గల ఆటో ను టేకులపల్లి బోడు కు వెళ్లే సెంటర్ లో ఆపి పరిశీలించగా అట్టి ఆటోలో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని వాటి బరువు 31 కేజీ 165 గ్రాములు వాటి విలువ 4 లక్షల 67,470/- రూపాయలు కలిగి ఉన్నదని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరము అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము పై ముగ్గురిపై నేరము రుజువు కాగా, మనిషి ఒక్క%శీ%టికి పది సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ స్పెషల్ ఆదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ , పి.వి.డి.లక్ష్మి లు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ (ఎస్. ఐ.)జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. కె.అబ్దుల్ ఘని, పిసి( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పులి రమేష్ లు సహకరించారు.

## మనుగుట్ట గ్రామాన్ని దత్తత తీసుకున్న భద్రాచలం 141 బి ఎన్, సి ఆర్ పి ఎఫ్




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 4/ అక్షరం న్యూస్ : తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం లోని మనుగుట్ట గ్రామాన్ని యూనిట్ 141 బి ఎన్, సి ఆర్ పి ఎఫ్ దత్తత తీసుకుంది. గుత్తికోయ కమ్యూనిటీకి చెందిన 242 మంది గ్రామస్తులకు అండగా నిలిచారు మంగళవారం 141 బిఎన్, సి ఆర్ పి ఎఫ్, ఎస్ఎంఓ డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి ఒక వైద్యా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇక్కడ వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గ్రామీణులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. మనుగుట్ట గ్రామానికి చెందిన 242 మంది గ్రామస్తులు ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో హాజరయ్యారు. వీరిలో మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో వైద్య శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ (పంచాయతీ కార్యదర్శి) సబ్ ఇన్ స్పెక్టర్ గణేష్ , మడివి ఆయతయ్య (మనుగుట్ట గ్రామ ప్రధాన్) కూడా ఈ కార్యక్రమానికి తమ మద్దతును అందించారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని భద్రాచలం 141 బిఎన్, సి ఆర్ పి ఎఫ్ ద్వారా నిర్వహించారు. ఇది సమాజ నిశ్చిత మరియు సామాజిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ దత్తత సి ఆర్ పి ఎఫ్, యొక్క సామాజిక బాధ్యత పట్ల అంకిత భావాని కి అది సేవలందించే ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి దాని నిబద్ధతకు నిదర్శనం. సి ఆర్ పి ఎఫ్ కి సమాజనిశ్చిత మరియు సామాజిక బాధ్యత యొక్క సుదీర్ఘ చరిత్ర ఉంది. వివిధ యూనిట్లు మరియు బెటాలియన్లు స్థానిక సమాజాల కు మద్దతు ఇవ్వడానికి, వైద్య సహాయం అందించడం నుండి విద్యా కార్యక్రమాలను నిర్వహించడం వరకు చొరవ తీసుకున్నారు.

ఈ కార్యక్రమం భారీ విజయాన్ని సాధించింది, గ్రామ నివాసితులు ఉచిత వైద్య పరీక్షలు, అందించిన మందుల నుండి ప్రయోజనం పొందారు. 141 బిఎన్, సి ఆర్ పి ఎఫ్ , భద్రాచలం మనుగుట్ట గ్రామాన్ని దత్తత తీసుకోవడం అనేది సమాజంపై సానుకూల ప్రభావం చూపడానికి 141 బిఎన్, సి ఆర్ పి ఎఫ్ చేపట్టిన అనేక కార్యక్రమాలలో ఒక ఉదాహరణ అని తెలిపారు. ...

# దేశరాజధాని ఢిల్లీలో ఓట్ల పండుగ

**అందరూ ఓటేయాలని ప్రధాని మోడీ పిలుపు**

**ఆప్ అవినీతిని గుర్తుకు తెచ్చుకోవాలన్న రాహుల్**





న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(, ( అక్షరం న్యూస్)

దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది.ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంభోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుంది. రాజ్యాంగాన్ని బలోపేతం చేసి ఢిల్లీని తిరిగి పురోగతి మార్గంలో నడిపిస్తుంది. ఓటు వేసేటప్పుడు, కలుషితమైన గాలి, మురికి నీరు, చెడిపోయిన రోడ్లకు ఎవరు బాధ్యులో గుర్తుంచుకోండి. స్వచ్ఛమైన రాజకీయాలు చేయడం గురించి మాట్లాడుకుంటూ ఢిల్లీలో అతిపెద్ద కుంభకోణానికి పాల్పడింది ఎవరు? అనేది గుర్తుంచుకోండి' అని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు 13,766 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. 70 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల 699 మంది అభ్యర్థుల పోటీపడుతున్నారు. ఈ నేతల భవితవ్యాన్ని ఢిల్లీ ఓటర్లు తేల్చనున్నారు. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. పాలనా రికార్డు, సంక్షేమ పథకాలే ఆధారంగా వరుసగా మూడవసారి అధికారంలోకి రావాలని ఆశిస్తోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఈ ఎన్నికల్లో గెలిచి మళ్లీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు దేశ రాజధానిలో రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపురేఖలు ఇవ్వగలదని అంతా భావిస్తున్నారు.

# అక్రమిత కాశ్మీర్‌కు హమాస్

**అప్రమత్తం అయిన భారత్ నిఘా**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5((( అక్షరం న్యూస్)

ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అడుగుపెట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో భారత నిఘా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేశారు. దీనిలో ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, సీనియర్ నాయకులు కూడా పాల్గొనున్నారు.

ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దామి ప్రసంగించనున్నట్లు కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. అతడు కశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలు తమ వాదనలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు దీనిని వాడుకోవచ్చు. మసూద్ అజర్ సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు సభకు హాజరుకావచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో భారత హోం మంత్రి అమిత్ షా మంగళవారం జమ్మూకశ్మీర్‌పై హైలెవల్ మీటింగ్‌ను నిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులను, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటి అంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కశ్మీర్‌లో వాహన తనిఖీలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గతేడాది ఆగస్టులో హమాస్ నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా దీనికి వేదికైంది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అతడు సన్నిహితుడు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు పాలాభిషేకం

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 5 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో కులగణలో బీసీలకు 42 శాతం ప్రాధాన్యత ఇచ్చి, ఎస్సీ వర్గీకరణకు అంగీకరిస్తూ బిల్లు పెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు మరియు బీసీ సెల్ మండల అధ్యక్షులు గోగుల రాఘవ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ దానిలో భాగంగా బీసీ కుల గణన మరియు ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపినందుకు బడుగు బలహీనవర్గాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# రైల్వేడిఆర్ఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 05: మండలంలోని నిడిగొండ రైల్వే గేటు వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు అసంతృప్తిగా ఉన్నాయని, నిడిగొండ నేషనల్ హైవే రోడ్డు నుండి ఆర్ యుబీ వరకు వచ్చే రోడ్డును వెడల్పు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బుధవారం సికింద్రాబాద్ రైల్వే నిలయంలో డిఆర్ఎంను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహా రెడ్డి, లింగాల జోగారెడ్డి, హయ్యత్ ఆలీ, గొట్టం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

ఫిబ్రవరి 5 (( అక్షరం న్యూస్)

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలుగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజెపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

# బంగారం ధరలు పరుగు

**రోజువారీగా వరుసగా పెరుగుదల**

**ధర 86,240 రూపాయలకు చేరిక**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(((( అక్షరం న్యూస్)

: బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడి అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి.

జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.



## ఒక్క కిస్ కోసం 37 టేకులు



సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషగేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానాన్నారు. %నూఎజవతీఅంవఎవత్% అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.

## రాహుల్ ద్రవిడ్ కారుకు రోడ్డు ప్రమాదం..

**గూడ్స్ ఆటో ఢీ కొన్న కారు**



టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తోన్న కారు, ఓ గూడ్స్ ఆటో ఢీ కొన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల.. ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో.. రోడ్డుపై ఆటో డ్రైవర్‌తో ద్రవిడ్ వాగ్వాదానికి దిగడం కనిపిస్తోంది. ఇది చిన్న ప్రమాదమే కావడంతో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదానికి కారణం.. ద్రవిడ్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా లేదా ఆటో డ్రైవర్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. బెంగళూరులోని బిజీ ఏరియా కన్నింఘమ్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ లో ఆటో డ్రైవర్ వెనక నుంచి స్పీడ్ గా వచ్చి ఢీ కొట్టాడని, ద్రవిడ్ చెప్పినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి 11 సెకన్ల వీడియో వైరల్ గా మారింది. వీడియోలో.. ద్రవిడ్ కారులో నుంచి దిగి.. తన కారుకు జరిగిన డ్యామేజ్ ను పరిశీలించి, అనంతరం డ్రైవర్ ను కన్నడ భాషలో ప్రశ్నిస్తున్నట్లుగా కనిపించింది. డ్రైవర్.. యాక్సిడెంట్ ఎలా చోటు చేసుకుందో వివరిస్తున్నట్లుగా కూడా ఈ వీడియోలో ఉంది. హై గ్రౌండ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జురిడిక్షన్ లో ఈ యాక్సిడెంట్ చోటు చేసుకుంది. కానీ ఇంకా దీనిపై అఫీషియల్ గా కంప్లైంట్ రిజిస్టర్ కాలేదని తెలిసింది. ప్రస్తుతానికి ద్రవిడ్ ఆటో డ్రైవర్ కాంటాక్ట్ నెంబర్ తీసుకుని, అక్కడి నుంచి వెళ్లిపోయారట. గతంలో (2018లో) రాహుల్ ద్రవిడ్, బెంగళూరుకు చెందిన ఓ సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు సంస్థ తనను రూ.4 కోట్ల రూపాయల మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ పలువురు స్పోర్ట్స్ పరన్స్ తో పాటు ఇతర సెలబ్రిటీలను మోసం చేసినట్లు వార్తలు రాగా.. వారిలో రాహులే మొదటగా బయటకు వచ్చి తాను మోసపోయినట్లు కంప్లైంట్ ఇచ్చినట్లు ఉంది.

# చిత్రోదయం

## కొంపముంచుతున్న ఏఐ

**మాధవన్‌కు అనుష్క ఫోన్**

వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2



'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

# క్రీడోదయం

## కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో రోహిత్ శర్మ

**ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై నిర్ణయం సమయం కావాలని బోర్డును కోరిన రోహిత్**

భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై తన నిర్ణయం ప్రకటించనున్నట్లు సమాచారం. రిటైర్మెంట్ కాకపోయినప్పటికీ, జట్టు కెప్టెన్సీ విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇప్పటికే బోర్డు ఈ దిశగా సంకేతాలు రోహిత్ కు పంపినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించన నేపథ్యంలో ఈ విషయాలపై చర్చ జరిగినట్లు బోర్డు వర్గాల సమాచారం. తన ఫ్యూచర్ ప్లాన్ల గురించి మరింత సమయం కావాలని రోహిత్ కోరగా, బోర్డు దానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. వెటరన్లు రోహిత్, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారు. ఇప్పటికే టీ20ల నుంచి వీరు ముగ్గురు వైదొలిగారు. 2027 వన్డే ప్రపంచకప్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జట్టును రూపొందించాలని బీసీసీఐ కృత నిశ్చయంతో ఉంది. దీంతో రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికను త్వరగా తెలిస్తే, బోర్డు త్వరగా నిర్ణయం తేల్చుకునే అవకాశముంది. ఇక రోహిత్ వారసునిగా చాలామంది పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందరికంటే మిన్నగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను రెండు ఫార్మాట్లలోనూ కెప్టెన్ గా చేయాలని భావించినా అతని ఫిట్ నెస్ లెవల్ జట్టును ఆందోళన పరుస్తోంది. ఐదు టెస్టుల సిరీస్ లాంటి సుదీర్ఘ టోర్నీకి తను నాయకత్వం వహించగలడా..? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో బోర్డు మరిన్ని ప్రత్యమ్నాయాలపై ఫోకస్ పెట్టింది. బుమ్రా తర్వాత బోర్డు యువ ప్లేయర్ శుభమాన్ గిల్ పేరును పరిశీలిస్తోంది. అయితే అతడి ఫామ్ కలవరపరుస్తోంది. ఇటీవల ఆస్ట్రేలియా టూర్లో రీ ఎంట్రీ ఇచ్చిన గిల్ ఘోరంగా విఫలమయ్యాడు. తననుతాను నిరూపించుకున్నట్లయితేనే కెప్టెన్సీ దక్కే అవకాశముంది. గిల్ తర్వత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్, కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ పై బోర్డు ఫోకస్ పెట్టింది. జైస్వాల్ వన్డేల్లో నిరూపించుకోవాల్సి ఉంది. టెస్టుల్లో ఇప్పటికే తన సత్తా చాటాడు. రోహిత్ రిటైర్ అయితే, అతని వారసుడిగా వన్డేల్లో జైస్వాల్ ఆడుతాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో యుక్త వయసులోనే పగ్గాలు అప్పగించి, బోర్డు సాహసం చేస్తుందా అనేది చూడాలి. ఇక పంత్.. నిలకడలేమి అతనికి మైనస్ గా మారే అవకాశముంది. పరిస్థితులతో సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్లు ఆడే పంత్ ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పగించడంపై బోర్డు మల్లగుల్లాలు పడుతుంది. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ టోర్నీ తర్వాత టీమిండియా కొత్త కెప్టెన్ పై అవగాహన వచ్చే అవకాశముంది.

## గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

**త్రిష ను సత్కరించి అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి**

జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీమిండియా మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన త్రిష ను సత్కరించి అభినందించారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. అలానే ఆమెకు రూ. కోటి రూపాయల నజరానా ప్రకటించారు. భవిష్యత్ లో దేశం తరుపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ అండర్ 19 వరల్డ్ కప్ టీమ్ మెంబర్స్ అయిన, తెలంగాణ కు చెందిన ధృతి కేసరికి రూ.10 లక్షలు, హెడ్ కోచ్ నౌషీన్,ట్రైనర్ షాలినికి రూ.10 లక్షల చొప్పున నజరానాను ప్రకటించారు. ఈ టీ20 ప్రపంచక్ టోర్నీ ప్రారంభం నుంచి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో త్రిష క్రికెట్ అభిమానులను ఆకట్టుకోవడంతో పాటు.. టీమిండియా కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది.

మలేషియా వేదికగా జరిగిన మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్ లో భారత అమ్మాయిలు విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్ లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి వరుసగా రెండో సారి ఛాంపియన్ గా నిలిచారు. ఈ కప్ సాధించడంలో గొంగడి త్రిష కీలక పాత్ర పోషించింది. బ్యాట్, బంతితో ఆల్ రౌండ్ షో చేసి ఆకట్టుకుంది. తుది పోరులో 33 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్ గా నిలిచింది. బౌలింగ్ లోనూ 3 వికెట్లు తీసింది. మొత్తంగా ఈ టోర్నీలో 77.25 సగటుతో 309 పరుగులు చేసింది త్రిష. ఇందులో ఓ అజేయ శతకం కూడా ఉంది. బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి ఆకట్టుకుంది. త్రిష బాదిన సెంచరీ ఈ టోర్నీ మొత్తానికే హైలైట్ గా నిలిచింది. జనవరి 28వ స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో త్రిష ఈ శతకాన్ని నమోదు చేసింది. తద్వారా అండర్ 19 మహిళల ప్రపంచ కప్ చరిత్రలో సెంచరీ బాదిన తొలి బ్యాటర్ గా రికార్డు సృష్టించింది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609